www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 72 | శనివారం | 04, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## రైస్ మిల్లర్లతో రేవంత్ సర్కారు కుమ్మక్కు

- తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయం
- చివరి గింజవరకు కొనుగోలు చేసేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధం
- జనవరి రెండో వారంలో రైతుల పక్షాన కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిరసన
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కేంద్రమంత్రి, బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి



హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు, తర్వాత అనేక రకాల హామీలిచ్చింది. కాంగ్రెస్ పార్టీ హామీలకే పరిమితమైంది తప్ప.. ఏ ఒక్క హామీని అమలు చేయలేదు. శాసనసభ ఎన్నికలకు ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి తెలంగాణ వ్యాప్తంగా పర్యటించి అనేక హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏ హామీని అమలు చేయలేని నిస్సహాయ స్థితిలో ఉంది.తెలంగాణ రాష్ట్రంలో రైతుల పరిస్థితి చాలా దయ నీయంగా ఉంది. డిసెంబరు 7న ప్రమాణ స్వీకారం అన్నరు..

మిగతా 2లో..




## ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే

- అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకూ-శ్రీకాకుళం నుంచి పాలమూరు వరకూ ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే
- 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా తెలుగుజాతి నిలవాలన్నదే నా ఆకాంక్ష
- ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఉద్యమంలో ప్రపంచంలోని తెలుగు వారంతా భాగస్వాములు కావాలి
- తల్లిని ఎలా గౌరవిస్తామో భాషనూ అలాగే గౌరవించాలి
- తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్
- ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం సాధిస్తాం
- హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు ముఖ్య అతిథిగా ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి ఉద్య మంలో ప్రపంచంలోని తెలుగువారంతా భాగస్వాములు కావాలని, 2047 నాటికి ప్రపంచంలో నెంబర్ వన్ గా తెలుగుజాతి నిలవాలన్నదే తన ఆకాంక్ష అని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. తెలుగువారికి ప్రపంచవ్యాప్త గుర్తింపు తెచ్చిన ఎన్టీఆర్ స్ఫూర్తితో పేదరికం లేని సమాజం సాధిస్తామని అన్నారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలకు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... ప్రపంచంలో ఉండే తెలుగువారందరినీ ఒకే వేదికపై చూడటం చాలా సంతోషంగా ఉంది. తెలుగువారి గౌరవాన్ని చాటిచెప్పిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు. ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహిస్తున్న ఈ తెలుగు మహా సభలను ఎన్టీఆర్ చేతుల మీదుగా

మిగతా 8లో..





## రాజధాని అవసరాలపై
# దృష్టి పెడదాం..

- రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రణాళికలివ్వండి
- బకాయి వసూలుపై దృష్టి పెట్టడండి
- మంజీరా పైప్‌లైన్‌కు ప్రత్యామ్నాయ లైన్ రూపొందించండి
- జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు
- హెచ్ఎండబ్ల్యుఎస్‌తో సీఎం రేవంత్‌రెడ్డి తొలి భేటీ



హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): రాబోయే 25 ఏండ్ల భవిష్యత్తు అవసరాలను అంచనా వేసుకొని, గ్రేటర్ హైదరాబాద్ సిటీలో మంచినీటి సరఫరాకు సరిపడే మౌలిక సదుపాయాల ప్రణాళికను తయారు చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జలమండలి అధికారు లను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్ సిటీ విస్తరణను దృష్టిలో పెట్టుకొని 2050 సంవత్సరం నాటికి పెరిగే జనాభా అవసరాలకు సరిపడేలా ఫ్యూచర్ ప్లాన్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఇంటింటికీ తాగునీటితో పాటు సీవరేజీ ప్లాన్ను రూపొం దించాలని, అవసరమైతే ఏజెన్సీలు, కన్సల్టెన్సీలతో అధ్యయనం చేయించాలని అన్నారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్లో శుక్రవారం హైదరాబాద్ జల మండలి బోర్డు సమావేశం జరి గింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోర్డు సమావేశ మవటం ఇదే తొలిసారి. బోర్డు ఛైర్మన్ హోదాలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి,

మిగతా 2లో..

### ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ
# త్వరగా పూర్తి చేయాలి

- రైతులకు మెరుగైన పరిహారం అందేలా చూడాలి...
- పంట పొలాలకు సులువుగా చేరేలా ఎన్‌హెచ్‌ల్లో అండర్‌పాస్‌లు నిర్మించాలి
- ఆర్ అండ్ బీ, అటవీ శాఖ సమన్వయంతో ముందుకు సాగాలి..
- మూడేళ్లలో హ్యామ్‌లో రహదారుల నిర్మాణం పూర్తి: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి3(వార్త వేదిక సూర్య): ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తర భాగానికి సంబంధించి భూ సేకరణను త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రైతులకు పరిహారం నిర్ణయించే విషయంలో ఉదారంగా వ్యవహరిం చాలని ఆయన సూచించారు. ఆర్బిట్రేటర్లుగా ఉన్న జిల్లా కలెక్టర్లు వీలైనంత ఎక్కువ మొత్తంలో రైతులకు పరిహారం అందేలా చూడాలన్నారు. ఆర్ఆర్ఆర్, జాతీయ రహదారుల భూ సేకరణ, పరిహారం, హ్యామ్ (హైబ్రిడ్ యాన్యుటి మోడల్) విధానంలో రహదారుల నిర్మాణం, రేడియల్ రోడ్ల నిర్మాణాలపై రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. భూ సేకరణ సమయంలో స్థానిక ప్రజా ప్రతినిధులతోనూ చర్చించాలని, తరచూ రైతులతో సమావేశమై.. ఆయా రహదారుల నిర్మాణాలతో కలిగే ప్రయోజనాలను వివరించడం ద్వారా భూ సేకరణను వేగవంతం చేయొచ్చని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఆర్ఆర్ఆర్ (దక్షిణ)కు ఎన్‌హెచ్ఏఐ సూత్రప్రాయ ఆమోదం తెలిపినందున... హెచ్ఎండీఏతో అలైన్‌మెంట్ చేయించాలని సూచించారు. హైదరాబాద్‌ను కలిపే 11 రహదారులకు ఆటంకం లేకుండా రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీఎం అన్నారు. రేడియల్ రోడ్లకు సంబంధించి ప్రభుత్వ భూమి అందుబాటులో ఉండడం, పారిశ్రామి కాభివృద్ధికి అనుకూలంగా ఉండడంతో పాటు అవుటర్ రింగు రోడ్డు, ఆర్ఆర్ఆర్ అనుసంధానంలో ఇబ్బందులు లేకుండా చూడాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలోని మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ, మహబూబాబాద్, ఖమ్మం మీదుగా సాగే నాగ్‌పూర్-విజయవాడ (ఎన్‌హెచ్-163జీ) రహదారి, ఆర్మూర్-జగిత్యాల-మంచిర్యాల రహదారి (ఎన్‌హెచ్-63), జగిత్యాల-కరీంనగర్ (ఎన్‌హెచ్ 563) రహదారుల నిర్మాణంతో పాటు వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల (ఎల్‌డబ్ల్యూఎఫ్) రహదారుల నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ, అటవీ అనుమతుల్లో అడ్డంకుల తొలగింపునకు సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ప్రజలకు ఉపయోగపడే రహదారుల నిర్మాణంలో అటవీ శాఖ ఎందుకు కొర్రీలు పెడుతోందని ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు (పీసీసీఎఫ్) డోబ్రియల్‌ను సీఎం


మిగతా 2లో..



సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జూబ్లిహిల్స్ నివాసంలో ఆ మహనీయురాలి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి,ప్రభుత్వ సలహాదారు హర్కర వేణుగోపాల్,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి,అనిరుధ్ రెడ్డి తదితరులు.

## దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

- జూలై 15 లోగా మున్నేరు వాగు రిటైనింగ్ వాల్ నిర్మాణం పూర్తి కావలసిందే
- రిటైనింగ్ వాల్ భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలి
- ప్రభుత్వ భూముల ఆక్రమణలపై ఏడు రోజులలో నివేదిక అందించాలి
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ఖమ్మం,జనవరి3(వార్త వేదిక సూర్య): దశాబ్దాల నుండి ఖమ్మం పాలేరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న మున్నేరు వాగు ముప్పు సమస్యకు మరో ఏడు నెలల్లోగా శాశ్వత పరిష్కారం లభిస్తుందని రెవెన్యూ ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మున్నేరు నది ఒడ్డున ముంపునకు గురవుతున్న నివాస కాలనీలకు శాశ్వత పరిష్కారం చూపుతూ నదీ తీరం వెంబడి రూ.690 కోట్లతో 17 కిలోమీటర్ల ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మిస్తున్నామని తెలిపారు. వచ్చే వానా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని జూలై 15వ తేదీలోగా ఎట్టి పరిస్థితులలోనూ పనులను పూర్తి చేసి తీరాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి, ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం మునిసిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య,

మిగతా 2లో..

### అల్లు అర్జున్‌కు
## రెగ్యులర్ బెయిల్



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): హీరో అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు భారీ ఊరట. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో షరతులతో కూడిన రెగ్యు లర్ బెయిల్ మంజూరు చేసింది. రూ.50 వేల రెండు పూచీకత్తులు సమ ర్పించాలని ఆదేశించింది. రిమాండ్ ముగిసిన నేపథ్యంలో ఇటీవల జరిగిన కోర్టు విచారణకు అల్లు అర్జున్ వర్చు వల్‌గా హాజరయ్యారు.

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

- 2030 నాటికి 20 ఏళ్ల మెగావాట్ల గ్రీన్ పవర్ ఉత్పత్తి లక్ష్యం
- రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి AI, ఫ్యూచర్ సిటీలు రీజినల్ రింగ్ రోడ్డు
- క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీపై స్టేక్ హోల్డర్స్‌తో ప్రత్యేక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్, జనవరి3(వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్రం గ్రీన్ పవర్ రంగంలో అద్భుత విజయాలను సాధించి, దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలు స్తోందని ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాంకేతికత, ఫార్మాస్యూటికల్స్, ఉత్పత్తి, వ్యవసాయా రంగాల అభివృద్ధికి కేంద్రంగా ఉద్భవించింద న్నారు. స్వచ్ఛమైన శక్తి వనరుల వినియోగంలో ముందంజ వేస్తూ, తెలంగాణ 11,399 గ్రీన్ పవర్ సామర్థ్యాన్ని సొంతం చేసుకుని, 2030 నాటికి 20,000 మెగావాట్ల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ముందుకు సాగుతోందన్నారు.

### రాష్ట్ర సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు

ఫ్యూచర్ సిటీ: విస్తరిస్తున్న పట్టణ జనాభా అవసరాలను తీర్చే ఆకుపచ్చ మరియు స్థిరమైన పట్టణ పర్యావరణ వ్యవస్థ రూపకల్పనకు శ్రీకారం చుట్టామన్నారు. హైదరాబాద్ సమీపంలో అత్యాధునిక కృత్రిమ మేధస్సు



మరియు స్మార్ట్ టెక్నాలజీలతో ఆధునిక నగర అభివృద్ధి.

ఫార్మా సిటీ: తెలంగాణను గ్లోబల్ ఫార్మాస్యూటికల్ హబ్‌గా తీర్చిదిద్దుతూ, లైఫ్ సైన్సెస్ రంగంలో అగ్రగామిగా మార్చడం.మెరుగైన కనెక్టివిటీ: నాల్గవ నగరం రీజినల్ రింగ్ రోడ్ (RRR), మెట్రో రైలు విస్తరణ, , విమానాశ్రయం, పారిశ్రామిక కారిడార్‌తోరాష్ట్రాన్ని లాజిస్టిక్స్ పవర్‌హౌస్‌గా మారుస్తున్నాయి.

### పునరుత్పత్తి శక్తి సామర్థ్యాలు:


ప్రస్తుత పునరుత్పత్తి శక్తి సామర్థ్యం 11,399 మెగావాట్లు, 7,889 మెగావాట్ల సౌరశక్తి,,2,518 మెగావాట్ల జలశక్తి, 771 మెగావాట్ల పంపిణీ పునరుత్పత్తి శక్తి, 221 మెగావాట్ల ఇతర పునరుత్పత్తి శక్తి (128 మెగావాట్లు పవన శక్తి) శ్రీశైలం, నాగార్జునసాగర్ వంటి ప్రాజెక్టుల్లో పంప్డ్ స్టోరేజ్ వున్నాయిల. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు మరియు గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ వంటి ఆధునిక పరిష్కారాలు పరిశీలనలో ఉన్నాయి. 54,717 మెగావాట్ల గాలివస్తు సామర్థ్యం కలిగి, దేశంలో టాప్-8 రాష్ట్రాలలో ఒకటిగా నిలుస్తోంది. విద్యు వాహన (EV) అభివృద్ధి, 872 EV ఛార్జింగ్ స్టేషన్లు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయి.

FY 24లో గరిష్ట విద్యుత్ డిమాండ్ 15,623 MW నుండి, FY 30 నాటికి 24,215 MW, FY 35 నాటికి 31,809 MW వరకు పెరుగుతుందని అంచనా వేస్తున్నా మన్నారు.

### 2030 నాటికి 20,000 మెగావాట్లు చేరుకునే లక్ష్యం

ఈ డిమాండ్‌ను నెరవేర్చేందుకు స్వచ్ఛమైన, నమ్మదగిన, సరసమైన, మరియు స్థిరమైన శక్తి వనరులు ముఖ్యమైనవి. తెలంగాణ రాష్ట్రం 54,717 మెగావాట్లకు పైగా గాలివస్తు సామర్థ్యాన్ని కలిగి ఉంది. అదనంగా, 300 సూర్యకాంతి రోజులతో రాష్ట్రం ఫోటోవోల్టిక్ సోలార్ ప్రాజెక్టులకు అనుకూలమైన ప్రాంతంగా నిలుస్తోంది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, గ్రీన్ హైడ్రోజన్ టెక్నాలజీ, మరియు పంప్డ్ స్టోరేజ్ వంటి ఆధునిక పద్ధతులను ప్రోత్సహిస్తోంది. విద్యుత్ వాహన చార్జింగ్ స్టేషన్ల సంఖ్య ప్రస్తుతం 872కి చేరుకుంది. పారిశ్రామికవేత్తలకు పన్ను మినహాయింపులు, చెల్లింపుల సబ్సిడీలు వంటి ప్రోత్సాహకాలు అందించడం ద్వారా

మిగతా 8లో..



## రహీం షరీఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం వార్తా వేదిక సూర్య న్యూస్, జనవరి 3:**
మండలం కేంద్రంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనార్టీ నాయకులు ఎండి రహీం షరీఫ్ ఆధ్వర్యంలో నిమ్న వర్గాల అభ్యున్నతికి అలుపెరుగని పోరాటం చేసి మహిళా విద్యా అభివృద్ధికి ఎనలేని కృషి చేసిన సామాజిక కార్యకర్త రచయిత్రి సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాలలోని ఉపాధ్యాయినీలకు ఘనంగా శాలువలతో సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్, నారాయణపూర్ మండలం మాజీ వార్డు సభ్యులు ముస్తఫా ఖాన్, వాజిద్, బంగారు రాజు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి భాయి పూలే జయంతి

**ఆత్మకూర్ (ఏం ) జనవరి 3 (వార్త వేదిక సూర్య):**
భారతదేశ తొలి పంతులమ్మ, స్త్రీ,పురుష లింగ వివక్షతను వ్యతిరేకించి, అణగారిన వర్గాల విద్యాభివృద్ధికి పాటుపడిన మహోన్నతురాలు సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ



సందర్భంగా మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సావిత్రి బాయ్ పూలె జయంతి రోజు మన రాష్ట్రా ప్రభుత్వం మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం పట్ల హర్షం వక్తం చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్ధులు,బీసీ సెల్ మండల అద్యక్షులు కట్టేకోల హన్మంతు గౌడ్ పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ నాయకులు మామిడి మోహన్ రెడ్డి, ఎలాగందుల మహేష్ బొంత అంజయ్య ముద్దసాని మల్లయ్య, సుదాగాని శ్రీనివాస్,ముద్దసాని శ్రీనివాస్,,యూత్ కాంగ్రెస్ మండల అద్యక్షులు చిత్తర్ల అనిల్, NSUI జిల్లా ప్రధానకార్యదర్శి తొండల అనిల్ కుమార్ గౌడ్, మహేష్, బన్నీ,శ్రీను, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ జానోద్ధారాకురాలు సావిత్రి భాయీ పూలే

**అడ్డగూడూర్ జనవరి 3(వార్త వేదిక సూర్య):**
స్త్రీ సమాజానికి నిరంతరం కృషి చేసిన స్త్రీ జానోద్ధారాకురాలు దేశానికి తొలి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే సేవలు చిరస్మరణీయమని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు.శుక్రవారం నాడు 194 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో అడ్డగూడూరు



మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమ, సమాజం కోసం నిరంతరం పాటు పడిన గొప్ప వ్యక్తి సావిత్రి పూలే అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తుప్పతి బీరప్ప జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య మండల ఇంచార్జి పూజారి సైదులు బుర్రఅనిల్ కుమార్ గూడెపు పాండు నాగులపల్లి బీరప్ప సురేష్ దామోదర్ అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు

**- జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం...**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, వార్తా వేదిక సూర్య న్యూస్:**
జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యాదాద్రి భువనగిరి కలెక్టరేట్ సమావేశ మందిరంలో విద్యా, సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 193వ జయంతి వేడుకలను నిర్వహించారు.



ఈ సందర్భంగా సావిత్రి బాయి పూలే చిత్రపటానికి సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ హనుమంత రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర గెజిటెడ్ ఉద్యోగుల సంఘం ట్రెజరర్ మందడి ఉపేందర్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జగన్మోహన్ ప్రసాద్,బీసీ సంక్షేమ శాఖ అధికారి యాదయ్య ,జిల్లా అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల బతుకులను మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

**- టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):**
సావిత్రీబాయి పూలే 194 జయంతి కార్యక్రమం స్థానిక జగదేవపూర్ చౌరస్తా వద్ద జ్యోతిరావు పూలే విగ్రహం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు.
భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి పూలే అని పేర్కొన్నారు.
సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన తెలంగాణ సర్కార్‌లిబి తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినిలకు రాష్ట్ర



ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని అన్నారు.బిఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, టి పి సి సి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల ఆదినారాయణ, మాదాస్ గోవర్ధన్, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ గంగా భవాని, రఘుబాబు, మండల కాంగ్రెస్ నాయకులు జిన్నా మల్లేష్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, , మైనారిటీ నాయకులు షేక్ షానూర్ బాబా, కిష్టయ్య తదితరులు పాల్గొని నివాళు లర్పించారు

# రైస్ మిల్లర్లతో రేవంత్ సర్కారు కుమ్మక్కు

(మొదటి పేజీ తరువాయి)
9వ తేదీన రుణమాఫీ ఫైలుపై సంతకం పెడతామన్నరు. అరకొర రుణమాఫీ మాత్రమే చేశారు. కాంగ్రెస్ ది ప్రజాప్రభుత్వం కాదు.. ప్రజలను మోసం చేసే ప్రభుత్వం. కాంగ్రెస్ పార్టీది చేతల ప్రభుత్వం కాదు.. ఇది మాటల, కోతల ప్రభుత్వం మాత్రమే. రైతు భరోసా పేరిట అనేక రకాల కొర్రీలు పెట్టే ప్రయత్నం చేస్తున్నరు.
కౌలు రైతులు, రైతు కూలీలను నట్టేట ముంచే ప్రయత్నం చేస్తున్నది. రాష్ట్రంలో ఏయే పంటలు సాగు చేస్తున్నారు.. ఏ గ్రామంలో రైతులు ఎంత సాగు చేస్తున్నారు.? ఎంతమంది రైతుకూలీలు ఉన్నారనే అన్ని రకాల వివరాలు రాష్ట్ర ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ దరఖాస్తుల పేరుతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నది. రైతులకు మేలు చేయాలనే చిత్తశుద్ధి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదు.
రుణమాఫీకి వాయిదాలతో కోత పెట్టారు. రైతు భరోసాకు కూడా కోతలు పెట్టే కుట్రలు చేస్తున్నరు. కేంద్రం రైతులను ఆదుకునేలా తీసుకొచ్చిన ఫసల్ బీమా యోజనను అమలు చేయడంలేదు. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ రైతులకు అనేక హామీలిచ్చింది. రైతు భరోసా కింద రూ.15 వేల చొప్పున ఆర్థిక సాయం, రైతు కూలీలకు రూ.12 వేలు ఇస్తామన్నది. ఇంతవరకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం వరి ధాన్యంతో పాటు సుమారు 10 రకాల పంటలపై రూ.500 బోనస్ ఇస్తామన్న హామీ అమలుకు నోచుకోలేదు.పత్తి, మొక్కజొన్న, కందులు, సోయాబీన్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు, జొన్నలకు రూ. 500 చొప్పున అదనంగా బోనస్ ఇస్తామని చెప్పి, ఇవ్వకుండా మోసం చేసింది.
కేంద్ర ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకు అదనంగా రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రతి పంటకు రూ. 500 బోనస్ ఇస్తమని చెప్పిన కాంగ్రెస్ పార్టీ.. కనీసం వరిధాన్యానికి కూడా ఇవ్వడం లేదు. కేవలం సన్నరకం ధాన్యానికే బోనస్ అంటూ సన్నాయినొక్కులు నొక్కింది. రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఆందోళన చేస్తే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు బేడీలు వేసి అవమానించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆందోళన చేసిన రైతులపై అక్రమ కేసులు పెట్టి, రైతుల చేతికి సంకెళ్లు వేసి అవమానం చేస్తున్నది. కాంగ్రెస్ పార్టీ రైతులకు ఆశచూపి వెన్నుపోటు పొడుస్తోంది.
ప్రధానమంత్రి పంటల బీమా పథకం (పీఎంఎఫ్‌బీవై)ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాదిరిగానే కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గత 13 నెలలుగా నీరుగారుస్తోంది. గతేడాది నవంబరు 30వ తేదీన పాలమూరులో రైతుపండుగ పేరుతో జరిగిన సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 4వ విడతలో రైతు రుణ మాఫీ నిధులు విడుదల చేస్తున్నట్లు చెక్కును ప్రదర్శించారు. కాని ఆ డబ్బు ఇంతవరకు పూర్తిగా రైతుల ఖాతాల్లో జమకాలేదు.
నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 70-80 శాతం వరకు పంటలపై ఎంఎస్ పీ పెంచింది. చివరి గింజ ధాన్యం కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నా.. ధాన్యం కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వైఫల్యం చెందింది రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఎంఎస్ పీ కంటే తక్కువ ధరలో ధాన్యం అమ్ముకునే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది.
కేంద్ర ప్రభుత్వం చెల్లిస్తున్న ఎంఎస్ పీకి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా.. నెలల తరబడి రైతుల ధాన్యం మార్కెట్ యార్డుల్లో పేరుకుపోయేలా, వర్షాలకు తడిసి ముద్దై మొలకెత్తేలా వ్యవహరించి, రైతులకు అన్యాయం చేసింది.ధాన్యం కొనుగోళ్లలో ఒక్క రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడదు. కేంద్ర ప్రభుత్వమే పైసలు చెల్లిస్తుంది. ధాన్యం కొనుగోలు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నది. అయినా ధాన్యం కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నది. రైతులు ఎంతధాన్యం పండించినా, చివరి గింజవరకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పారదర్శకంగా కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉంది. క్వింటాలు ధాన్యానికి కనీస మద్దతు ధరతో పాటు మండీ హమాలీ చార్జెస్, ట్రాన్స్ పోర్టేషన్ ఛార్జీలు, ఐకేపీ సెంటర్లు, రైతు సంఘాలు, మార్కెట్ యార్డులకు కమీషన్, గోడౌన్లకు ఛార్జీలు, ప్రభుత్వ అధికారులకు ఛార్జీలు, వడ్ల బస్తాలకు, గన్నీ బ్యాగులకు.. ఇలా ప్రతి నయాపైసా కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. మరి రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసేందుకు నొప్పేంటి..?
జనవరి 1వ తేదీన నరేంద్ర మోదీ ప్రభుత్వం కేబినెట్ లో రైతులకు మేలు చేసేలా నిర్ణయం తీసుకుంది. అనేక దేశాల మధ్య యుద్ధ వాతావరణం, రాజకీయ సంక్షోభం, ఆర్థిక మాంద్యం కారణంగా ఎరువుల ధరలు పెరిగాయి. అయినప్పటికీ రైతుల మీద భారం పడకుండా పెరిగిన ఎరువుల ధరల భారాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తూ రైతులను ఆదుకుంటోంది. కేంద్ర ప్రభుత్వం యూరియా మీద కేంద్ర ప్రభుత్వ సబ్సిగడీ మొత్తం ప్రతి బస్తా (యూరియా 45 కేజీలు) కు రూ. 2,236 ఇస్తున్నది. అంటే.. రూ. 2,503 ధర ఉన్న యూరి యాపై రూ. 2,236 మేరకు సబ్సిడీ చెల్లిస్తున్నది. అంటే.. దీనిపై రైతులు చెల్లిస్తున్నది కేవలం రూ. 267 మాత్రమే. కేంద్ర ప్రభుత్వం తెలంగాణలో రూ. 33 వేల కోట్ల మేరకు ఎరువుల సబ్సిడీ రైతులకు అందిస్తున్నది.
జనవరి రెండో వారంలో రైతుల పక్షాన రైతుల సమస్యలపై భారతీయ జనతా పార్టీ తరఫున కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో అన్ని జిల్లా కలెక్టర్లు, మండల ఆఫీసర్లు, తహ శీల్దార్లకు విజ్ఞాపన పత్రాలు ఇచ్చి నిరసన తెలియజేస్తాం.

# ఆర్ఆర్ఆర్‌కు భూ సేకరణ త్వరగా పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)
ప్రశ్నించారు. గతంలో కొన్ని నిబంధనలు పాటించకపోవ డంతో సమస్యలు ఉన్నాయని పీసీసీఎఫ్ బదులిచ్చారు. రాష్ట్ర స్థాయిలో పరిష్కారమయ్యే సమస్యలను ఇక్కడే పరిష్కరిస్తా మని, కేంద్ర అటవీ, పర్యావరణ శాఖకు సంబంధించి ఏవైనా సమస్యలుంటే వెంటనే నివేదిక రూపంలో సమర్పించాలని సీఎం ఆదేశించారు. ఆర్ అండ్ బీ, అటవీ శాఖ నుంచి ఒక్కో అధికారిని ప్రత్యేకంగా ఈ సమస్యల పరిష్కారానికి కేటాయించాలని సీఎం సూచించారు.
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వారితో పది రోజులకోసారి సమీక్షించి త్వరగా క్లియరెన్స్ వచ్చేలా చూడాలని, ఇక్కడ కాకపోతే ఆర్ అండ్ బీ, అటవీ శాఖ మంత్రులు ఢిల్లీ వెళ్లి కేంద్ర మంత్రి, అధికారులతో సమావేశమై అనుమతులు సాధించాలని సీఎం సూచించారు. జాతీయ రహదారుల నిర్మాణంలో అండర్ పాస్‌ల నిర్మాణాన్ని విస్మరిస్తుండడంతో రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆ సమస్య ఎదురుకాకుండా నిర్మాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. రైతులు కిలోమీటర్ల కొద్ది దూరం వెళ్లి తిరిగి వచ్చే పరిస్థితి లేకుండా చూడాలని సీఎం సూచించారు.

### హ్యామ్ విధానంలో...

రాష్ట్రంలో హ్యామ్ విధానంలో ఆర్ అండ్ బీ పరిధిలో 12 వేల కిలోమీటర్లు, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 17,700 కిలోమీటర్లు రహదారులు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ రహదారుల నిర్మాణానికి సంబంధించి పాత జిల్లాలను యూనిట్‌గా తీసుకోవాలని సూచించారు. ఆర్ అండ్ బీ, పంచాయతీరాజ్ శాఖ అనే తేడా లేకుండా ఒకే రకమైన నాణ్యతా ప్రమాణాలతో చేపట్టాలని సీఎం ఆదేశించారు. ఇందుకు సంబంధించి కన్సల్టెన్సీల నియామకం, డీపీఆర్ ల తయారీ... రహదారుల నిర్మాణం విషయంలో క్రియాశీలకంగా వ్యవహరించాలని అధికారు లను సీఎం ఆదేశించారు.
మూడేళ్లలో ఈ రహదారుల నిర్మాణం పూర్తికావాలని సూచించారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు చేపట్టాలని, కూలిన వంతెలను వెంటనే నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. రహదారుల నిర్మాణం, మరమ్మతులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం వాటా నిధులు వెంటనే విడుదల చేసి, కేంద్రం నుంచి రావాల్సిన మ్యాచింగ్ గ్రాంట్‌ను పొందాలని ఆర్థిక శాఖ అధికారులకు సీఎం సూచించారు.
సమీక్షలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఆర్ అండ్ బీ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్‌రాజ్, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీలు వి.శేషాద్రి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, ముఖ్యమంత్రి కార్యదర్శులు షానవాజ్ ఖాసీం, మాణిక్ రాజ్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దశాబ్దాల సమస్యకు త్వరలో శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)
అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి లతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణం, భూసేకరణ పై సమీక్షించారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిటర్నింగ్ వాల్ నిర్మాణానికి 234 ఎకరాల భూమి అవసరం ఉండగా 64 ఎకరాలు ప్రభుత్వ భూములు ఉండగా 170 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని వెంటనే ఈ భూములను సేకరించడానికి యజమానులతో మాట్లాడి యుద్ధ ప్రతిపాదికన భూసేకరణ జరపాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. వర్షాకాలంలో మున్నేరు వాగు పొంగి పొర్లడం వల్ల ఖమ్మం, పాలేరు నియోజకవర్గం ప్రజలు తరచూ వరద సమస్యలు ఎదుర్కొంటున్నారని ఇటువంటి పరిస్థితిని నియంత్రించడానికి రిటర్నింగ్ వాల్ నిర్మాణం ఒకటే పరిష్కారం అని అన్నారు.
రిటైనింగ్ వాల్ డిజైన్ చేసే సమయంలో చెక్ డ్యాం ప్రవాహం పరిగణలోకి తీసుకున్నారా, నగరంలోని క్యాచ్ మెంట్ ఏరియా నుంచి వచ్చే వరద అంచనా ఎంత వంటి వివరాలను ఈ సందర్భంగా మంత్రి ఆరా తీశారు. ప్రతి నెల రెండు రోజులు ఈ పనులను తనిఖీ చేయడం జరుగుతుందని, ప్రతి రోజూ ఎంత మేరకు పని జరగాలో ప్రణాళిక తయారు చేసుకోవాలని, పనులు పూర్తి చేసేందుకు అవసరమైన అదనపు బృందాలను ఫీల్డ్ లెవల్లో ఏర్పాటు చేయాలని, ప్రతి రోజు పనుల పురోగతి వివరాలు వాట్సాప్ లో అప్ డేట్ చేయాలని అన్నారు.
మున్నేరు నది ఎఫ్.ఎస్.టి. వివరాలు తెలుసుకున్న మంత్రి, గత సెప్టెంబర్ లో వచ్చిన విధంగా భారీ వరదలు వస్తే ఎంత మేరకు నీరు చేరుతుంది, అధికంగా ఫోర్స్ తో నీటి ప్రవాహం వచ్చినప్పుడు తట్టుకునేందుకు రిటైనింగ్ వాల్‌లో పాటించాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మున్నేరు నది రిటైనింగ్ వాల్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణ ఎంజాయ్ మెంట్ సర్వే రెండు రోజులలో పూర్తి చేసి వివరాలు సమర్పించాలని కలెక్టర్ కు తెలిపారు. ఎన్.ఎస్.పి. సంబంధించిన భూములు, ఖమ్మం అర్బన్ లోని భూములు ఎంత సేకరించాలి, దానికి నిర్దేశించుకున్న ప్రణాళిక ఇటువంటి పూర్తి వివరాలు నివేదికలు ఉండాలని మంత్రి పేర్కొన్నారు.
మున్నేరు నది బఫర్ జోన్ పరిధిలో అక్రమ నిర్మాణాల వివరాలు, ఖమ్మం అర్బన్ పరిధిలో ప్రభుత్వ భూములలో జరిగిన ఆక్రమణలకు సంబంధించి వారం రోజులలో పూర్తి నివేదిక అందించాలని రెవెన్యూ డివిజన్ అధికారిని ఆదేశించారు.
భూ సేకరణ కోసం సంబంధిత రైతులతో సంప్రదింపులు జరిపేందుకు నిపుణుల కమిటీ నియమించుకోవాలని అన్నారు. రిటైనింగ్ వాల్ నిర్మాణం వల్ల కలిగే లాభాలను వివరిస్తూ రైతులు భూములు ఇచ్చేందుకు ముందుకు వచ్చేలా చూడాలని అన్నారు.
ఎంజాయ్ మెంట్ సర్వేలో ప్రభుత్వ భూములు ప్రైవేటు భూములుగా క్రింది స్థాయి సిబ్బంది ఎక్కడైనా ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, ఎక్కడ ఎటువంటి అవకతవకలకు పాల్పడడానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు.

# రాజధాని అవసరాలపై దృష్టి పెడదాం..

(మొదటి పేజీ తరువాయి)
ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్య దర్శి దానకిషోర్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా, హెచ్ఎం డబ్ల్యుఎస్ ఎండీ అశోక్ రెడ్డి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం హైదరాబాద్ సిటీలో ఉన్న జనాభాకు సరిపడే తాగునీటిని సరఫరా చేస్తున్నామని, మొత్తం 9800 కిలోమీటర్ల డ్రింకింగ్ వాటర్ డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ ద్వారా 13.79 లక్షల కనెక్షన్లకు నీటిని సరఫరా చేస్తున్నట్లు సీఎంకు అధికారులు నివేదించారు. మంజీరా, సింగూరు, గోదావరి, కృష్ణా నుంచి సిటీకి ప్రస్తుతం నీటి సరఫరా జరుగుతోందని, గోదావరి ఫేజ్ 2 ద్వారా మరింత నీటిని తెచ్చుకొని ఉస్మాన్ సాగర్ , హిమాయత్ సాగర్ వరకు తాగునీటి సరఫరాకు డిజైన్ చేసిన ప్రాజెక్టుపై సమావేశంలో చర్చ జరిగింది.
హైదరాబాద్ తాగునీటి అవసరాలకు నిర్దేశించిన గోదావరి ఫేజ్ 2 ప్రాజెక్టుకు మల్లన్నసాగర్ నుంచి నీటిని తీసుకోవాలా, కొండపోచమ్మ సాగర్ ను నీటి వనరుగా ఎంచుకోవాలా.. అనే అంశంపై సమావేశంలో చర్చించారు. కన్సల్టెన్సీ ఏజెన్సీలు ఇచ్చిన రిపోర్టుతో పాటు నీటి లభ్యత ఎక్కువగా ఉండటం, లిఫ్టింగ్ వ్యయాన్ని దృష్టిలో పెట్టుకొని మల్లన్నసాగర్ నుంచే తాగునీటి సరఫరా ప్రాజెక్టును చేపట్టాలని నిర్ణయం తీసుకున్నారు. గతంలో ప్రతిపాదించిన 15 టీఎంసీలకు బదులు, సిటీ అవసరాల దృష్ట్యా 20 టీఎంసీల నీటిని తెచ్చుకునేలా మార్పులకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జలమండలి ఆదాయ వ్యయాల నివేదికను ఎండీ అశోక్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. జలమండలికి వచ్చే ఆదాయం ఉద్యోగుల జీతభత్యాలకు, తాగునీటి సరఫరా నిర్వహణ ఖర్చులకు సరిపోతుందని వివరించారు. వివిధ ప్రభుత్వ విభాగాలు, కార్యాలయాల నుంచి దాదాపు రూ. 4,300 కోట్ల బకాయిలు రావాల్సి ఉన్నాయని, కరెంటు బిల్లులకు జలమండలి దాదాపు రూ.5,500 కోట్లు బాకీ పడిందని, రూ.1,847 కోట్లు గతంలో తీసుకున్న అప్పులున్నాయని, దాదాపు రూ. 8,800 కోట్ల రెవిన్యూ లోటు ఉందని వివరించారు.
ఆదాయ వ్యయాలు ఆశాజనకంగా లేవని, వీటిని అధిగమించేందుకు ఆర్థిక శాఖ సమన్వయంతో తక్షణ కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జలమండలి తమ సొంత ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలని, అందుకు అనుసరించాల్సిన విధానాలను అధ్యయనం చేయాలని సూచించారు.
ఇప్పటికే 20 వేల లీటర్ల నీటిని సిటీలో ఉచితంగా సరఫరా చేస్తున్నందున, ఇతర కనెక్షన్ల నుంచి రావాల్సిన నల్లా బిల్లు బకాయిలు క్రమం తప్పకుండా వసూలయ్యేలా చూడాలని అన్నారు. జలమండలి కొత్తగా చేపట్టే ప్రాజెక్టులకు అవసరమయ్యే నిధులను సమకూర్చుకోవాలని, తక్కువ వడ్డీతో రుణాలు తెచ్చుకునే ప్రత్యామ్నాయాలను ఎంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. అందుకు వీలుగా ప్రాజెక్టు డీపీఆర్లు తయారు చేయించాలని చెప్పారు.
మంజీరా నుంచి 1965 నుంచి సిటీలో పలు ప్రాంతాలకు నీటిని సరఫరా చేస్తున్న పైపు లైన్లకు కాలం చెల్లిందని, దీంతో రిపేర్లు వస్తే దాదాపు పది నుంచి 15 రోజులు నీటి సరఫరా నిలిచిపోతోందని అధికారులు సీఎంకు వివరించారు.
ఈ పాత లైను వెంబడి ప్రత్యామ్నాయంగా మరో అధునాతన లైన్ నిర్మించేలా కొత్త ప్రాజెక్టు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అవసరమైతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జల జీవన్ మిషన్ ద్వారా నిధులు తెచ్చుకునేందుకు వీలుగా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.

# ప్రజల సమస్య పరిష్కారమే నా నిరంతర ఎజెండా..

**- ఎంపీ ఈటల రాజేందర్**




**ఎల్‌బి నగర్, వార్త వేదిక సూర్య, 03జనవరి:** శివారు ప్రాంతాల్లో రోడ్లు, డ్రైనేజీలు లేక అస్తవ్యస్తంగా ఉన్నాయి. బిల్లులు రావడంలేదని కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదు. కోటి జనాభా ఉన్న హైదరాబాద్ నగరం ఇంత దారుణ దుస్థితిలో ఉంది. గతంతో టెండర్లు అయిన పనుల బిల్లులు చెల్లించి తక్షణమే ఆపనులు పూర్తిచేయాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ డిమాండ్ చేసారు. శుక్రవారం ఎల్బీనగర్ నియోజకవర్గంలోని కొలను శివారెడ్డినగర్ నుండి మథర్ డైరీ మధ్యలో డ్రైనేజీ లింక్ కలపకపోవడం వల్ల చాలా ఏళ్లనుండి సమస్య ఉండడంతో జేసిబి తెప్పించి దగ్గర ఉండి అడ్డుగా ఉన్న గోడ కూలగొట్టించి డ్రైనేజీ లింక్ కలిపేల చూడడంతో స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జిహెచ్ఎంసి లో పనిచేస్తున్న వారికి ఆరు నెలల వరకు బ్యాంక్ అప్పు ఇప్పిస్తామని చెప్తున్నారట. ఇది నగర అభివృద్ధికి తిరోగమనం. ఈ పద్ధతి తప్పు పరువు పోతుంది. ఈ పద్ధతి వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. కాంట్రాక్టర్ల మీటింగ్ పెట్టి వారికి బిల్లులు వస్తాయనే విశ్వాసం కలిపించండి అప్పుడే పనులు చేయగలుగుతారని సూచించారు.

జిహెచ్ఎంసిని నిర్వీర్యం చేయవద్దు. మేయర్ పార్టీ మారిన తరువాత చర్చలే లేవు. గ్రూపులుగా విడిపోయారు. పాలకమండలి ప్రజల సమస్యలమీద చర్చించిన పాపానపోలేదు. అభివృద్ధికి నిధులు ఇవ్వకపోతే ఇక్కడ కాంగ్రెస్ పార్టీకి పుట్టగతులుండవు. హైదరాబాద్ ఇన్చార్జి మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న దీర్ఘకాలిక సమస్యల మీద సమావేశం పెట్టి పరిష్కారం చేయాలని డిమాండ్ చేసారు.

ఎల్బీనగర్ నుండి మల్కపూర్ వరకు నేషనల్ హైవే పనులు జరుగుతున్నాయి. గోడలు కట్టి ఆర్వోబిలు నిర్మిస్తే రెండు వైపులా మూసుకుపోతుందనీ నేను రిప్రెసెంట్ చేసా హయత్ నగర్ దగ్గర ఒప్పుకున్నారు కానీ పనామా దగ్గర ఇంకా క్లారిటీ రాలేదన్నారు. కాలనీ డ్రైనేజీలు ఇరవై ఏళ్ళు అయినా పూర్తి చేయలేదు. ఈరోజు ఆ సమస్య పరిష్కరించి వచ్చా. కొత్తగా ఏర్పడ్డ కాలనీలలో తాగునీరు, లైట్లు, డ్రైనేజీ, రోడ్లు ఏర్పాటుకు వెంటనే నిధులు ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఇల్లు కట్టుకునేటప్పుడు రకరకాల చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్నారు కానీ కనీస వసతులు కల్పించడం లేదు. పాత పోచంపల్లి రోడ్డుపై రాష్ట్ర, కేంద్ర అటవీశాఖ గోడ పెట్టడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. వ్యక్తిగతంగా పరిశీలించాను ఆ శాఖల వారితో మాట్లాడి సమన్వయం చేసి దానిని కూడా పరిస్కరిస్తామని తెలిపారు. సమావేశంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కళ్లెం నవజీవన్ రెడ్డి, చింతల అరుణ సురేందర్ యాదవ్, కొప్పుల నర్సింహా రెడ్డి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, జీఎం శ్రీనివాస్ రెడ్డి, ఎజిఎంలు మాధవి, రాజగోపాల్, ఏఈ రాజు, బానుక మల్లికార్జున్, శ్రీనివాస్ రెడ్డి వివిధ కాలనీల అధ్యక్షులు, పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిలుకూరు ఇంద్రేశం సన్నిధిలో
# ఘనంగా అయ్యప్ప మండల మహా పడిపూజ

- **భక్తిశ్రద్ధలతో అయ్యప్ప మాలదారుల ఇరుముడి పూజ మహోత్సవం**
- **శబరిమలై యాత్రకు బయలుదేరిన స్వాములకు**
- **వీడ్కోలు పలికిన స్వాముల తల్లిదండ్రులు గ్రామస్తులు**





**మొయినాబాద్ జనవరి 03 (వార్త వేదిక సూర్య):** అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ఇంద్రేశం అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మండల మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా శబరిమలై యాత్రకు వెళ్తుతున్న స్వాములు సురక్షితంగా తిరిగి రావాలని బిజెపి సీనియర్ నాయకుడు మంచి రేవుల శ్రీరాములు ముదిరాజ్ అన్నారు. శుక్రవారం చిలుకూరు గ్రామ సమీపంలోని ఇంద్రేశం సన్నిధానం నుంచి అయ్యప్ప దీక్ష పూర్తి చేసుకొని శబరిమలై యాత్రకు వెళ్లిన స్వాములకు గ్రామస్తులు స్వాముల తల్లిదండ్రులు వీడ్కోలు పలికారు.

18 వ పడి గురు స్వాములు భార్గవ్ గురు స్వామి, ఆయనతోపాటు నరసింహ గురుస్వామి హిరాన్ గురు స్వామితో కలిసి స్వాములు బయలుదేరి వెళ్లారు. మంచిరేవుల శ్రీరాములు మాట్లాడుతూ.. స్వాములు యాత్రను ప్రశాంతంగా స్వామివారిని దర్శించుకుని రావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఆంద్రు, సహదేవ్ గౌడ్ దర్గా నరేందర్, జొన్నాడ సత్యనారాయణ ముదిరాజ్, జొన్నాడ యాదయ్య ముదిరాజ్, రాజు, గౌర యాదగిరి, సంగెరి మల్లేష్, బండారి విక్రమ్ రెడ్డి, వడ్ల మహేష్ చారీ, కడుమూరి మల్లా రెడ్డి, మందుల నరేష్, కొయ్యడా శ్రీనాథ్, సదువు నవీన్, గోపికాంత్, కుమ్మరి శ్రీకాంత్ సన్నిధానం స్వాములు గ్రామస్తులు తల్లిదండ్రులు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి భారతీయ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**మొయినాబాద్ జనవరి 03 ( వార్తా వేదిక సూర్య):** మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా194 సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ముందుగా వారి చిత్రపటానికి పూలమాలవలసి నివాళులర్పించారు.

అనంతరం ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు మాట్లాడుతూ భారతదేశానికి తొలి మహిళా ఉపాధ్యాయురాలు మాతా పూలే అని వారు అన్నారు ఆనాడు భారత దేశంలో స్త్రీలకు చదువు నిరాకరించబడినప్పుడు మహనీయులు జ్యోతిరావు పూలే మొట్టమొదట తన చదువు నేర్చుకుని తన భార్యకు చదువు నేర్పి సమాజంలో ఉన్న స్త్రీలందరికీ చదువు నేర్పడానికి ఆదర్శం అయ్యారు అలాంటి వారి జయంతిలో జరుపుకోవడం అంటే అదృష్టంగా భావించాలని అన్నారు.

నేటి నేడు సమ సమాజ స్థాపన కోసం నడుము బిగించి మహిళాలకు తెల్ల కోట్,నల్లకోట్, కాకి కోట్, మహిళలకు ఇచ్చినటువంటి ఉపాధ్యాయురాలు ఆర్టిస్టుగా తయారయ్యారు.

నేటి సమాజాన్ని యువతరానికి వాళ్ళని ప్రతి విద్యార్థి ఆదర్శంగా తీసుకొని కార్యక్రమంలో అలిండియా అంబేద్కర్ యువజన సంఘము మొయినాబాద్ మండల అధ్యక్షులు పానగారి యాదగిరి, మాల సంఘము మొయినాబాద్ మండల కోశాధికారి మాల రాజు, సురంగల్ అంబేద్కర్ సంఘము మాజీ అధ్యక్షులు రామగాల్ల గిరి బాబు,సిపిఐ మొయినాబాద్ మండల కార్యదర్శి కోడిజోటు శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ యువకులు గుర్రాల భాస్కర్, చాకలి శ్రీనివాస్,నాయకులు కృష్ణ రావు,ఏర్పుల దయాకర్, యండి ఇనాయత్,కోడి జోట్టు నరేందర్ పాల్గొన్నారు

# మహేశ్వరం అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డితో కెఎల్ఆర్ భేటీ

- **సీఎం రేవంత్ రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన కాంగ్రెస్ నేతలు**
- **ఫోర్త్ సిటీ పనులు వేగవంతం చేస్తాం: కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**
- **మహానగరానికి హెల్త్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీస్ క్యూ: కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**




**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం నియోజకవర్గం మహానగరంగా మార్చేందుకు స్పీడ్ గా అడుగులు పడుతున్నాయని కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జీ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ ముఖ్యమంత్రి నివాసంలో ప్రత్యేకంగా రేవంత్ రెడ్డి,ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు కేఎల్ఆర్ , దేపా భాస్కర్ రెడ్డి,ఈ సందర్భంగా ఇరువురు నేతలు కాసేపు భేటీ అయ్యారు.

మహేశ్వరం నియోజకవర్గంలో ఫోర్త్ సిటీ, గ్రీన్ ఫార్మా, స్కిల్ యూనివర్సిటీ, హెల్త్, ఎడ్యుకేషన్ హబ్స్, ఇండస్ట్రియల్ పార్క్స్, మెట్రో రైలు రాకతో శరవేగంగా అభివృద్ధి చెందనుందని సీఎం రేవంత్ రెడ్డి , కేఎల్ఆర్, చర్చించినట్లు తెలుస్తోంది.

దేశానికే తలమానికం కానున్న 330 ఫీట్ల రోడ్డు, ఓ ఆర్ ఆర్ టు ట్రిబుల్ ఆర్ వరకు విస్తరించే రోడ్లు, కంపెనీలకు భూసేకరణ సమస్య తలెత్తకుండా చూడాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి,కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సూచించినట్లు సమాచారం.

ప్రపంచ స్థాయి అగ్ర సంస్థలు ఫోర్త్ సిటీకి క్యూ కడుతున్నాయని ముఖ్యమంత్రి అన్నారు.

ఇప్పటికే క్షేత్ర స్థాయిలో కెఎల్ఆర్ ..

జెన్నాయిగూడ, కందుకూరు మండల రైతులను భూసేకరణకు ఒప్పించటం పట్ల సీఎం హర్షం వ్యక్తం చేశారు.

రైతులు నష్ట పోకుండా పరిహారం, ప్లాట్లు, మహిళలకు సోలార్ ఎనర్జీ ప్లాంట్స్ ఇస్తామని హామీ ఇచ్చినట్లు ముఖ్యమంత్రి దృష్టికి కిచ్చెన్నగారు తీసుకెళ్లారు.

ఫోర్త్ సిటీతో పాటు మహేశ్వరం, కందుకూరు మండలాలను మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దే అంశాలను చర్చించారు.

నిరంతరం మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న. కేఎల్ఆర్, ను అభినందిస్తూనే అందరిని కలుపుకొని పోవాలని. స్కిల్ యూనివర్సిటీ సహా ఫోర్త్ సిటీ పనులను నిరంతరం, పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, కి సూచించినట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.

ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి సహా ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# గురుకుల ఘనంగా సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు

**సావిత్రిబాయి మహిళలకి ఆదర్శం ప్రిన్సిపల్ శిరీష**



**మహేశ్వరం (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రంలో జేజే కళాశాలలో కొనసాగుతున్న మహాత్మ జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో తలకొండపల్లి రాజేంద్రనగర్ గురుకుల బాలుర పాఠశాలలో స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసే స్త్రీల హక్కుల కోసం పోరాడే మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, జన్మదిన సందర్భంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి మహేశ్వరం . కందుకూరు మండలాల ఏఈ కార్తీక్ . కందుకూర్ ఏఈ రఘు. మహేశ్వరం ఏఈ శారద మాట్లాడుతూ సావిత్రిబాయి బాల్యవివాహాలు అరికట్టి మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసినందుకే మాకు ఈ గౌరవం దక్కిందన్నారు పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష మాట్లాడుతూ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరపడం సావిత్రిబాయి తో యావత్తు మహిళా ఉపాధ్యాయులందరికీ గౌరవం దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులను విద్యార్థులు సన్మానించి సంతోషం వ్యక్తం చేశారు.




# రైతులకు అండగా మోడీ ప్రభుత్వం

**- బిజెపి సీనియర్ నాయకుడు దర్గా నరేందర్**



**మొయినాబాద్,జనవరి 03( వార్తా వేదిక సూర్య):** రైతుల అభివృద్ధి కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పాటుపడుతుందని బీజేపీ సీనియర్ నాయకుడు దర్గా నరేందర్ అన్నారు శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.... ప్రధాని నరేంద్రమోడీ పీఎం కిసాన్ సమ్మాన్ నిధి రూ.6వేల నుంచి రూ.10వేలకు పెంచడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతుబంధు ఇవ్వకుండా రైతులను మోసం చేశారని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. రైతుల మేలు గురించి ఎంతో ఆలోచిస్తుందన్నారు. రైతును రాజును చేయడమే బీజేపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. తెలంగాణలో ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇస్తానన్న రూ.15వేలు రైతుభరోసా వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల పెట్టుబడి మోడీ ప్రభుత్వం రూ.10వేలు పెంచడంతో రైతులంతా ఆనందంగా ఉన్నారన్నారు.

## జాగృతి విద్యార్థి విభాగం క్యాలెండర్ ఆవిష్కరణ

**హైదారాబాద్, జనవరి3, వార్త వేదిక సూర్య:** తెలంగాణ జాగృతి నాయకురాలు అర్చన సేనాపతి అధ్యక్షతన తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు నిజాంబాద్ గౌరవ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం జాగృతి విద్యార్థి నాయకులు మునుకుంట్ల నవీన్ గౌడ్ రూపొందిన నూతన సంవత్సర క్యాలెండర్ 2025 ను కవిత చేతుల మీదుగా



ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్ కుమార్ ధరణికోట, భగత్ యాదవ్, సునీల్ జోషీ, రాజ్ కుమార్, శ్రీకాంత్ యాదవ్, ఈశ్వేర్, అజయ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయం

**ధంతాలపల్లి , (వార్తా వేదిక సూర్య):** సావిత్రిబాయి పూలే 194 వ జయంతి ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం స్థానిక అక్షర హైస్కూల్లో ఘనంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించడమైనది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సింగారపు యాకయ్య మరియు వైస్ ప్రిన్సిపాల్ తిరునగరి శ్రీధర్ మాట్లాడుతూ




భారత దేశ ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయముగా నిలుస్తాయని తెలియచేస్తూ ఆమె జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వ అధికారికముగా ప్రతి సంవత్సరం జనవరి 3 వ తేదీ న నిర్వహిచాలని జి వో తీసుక రావడం మహిళా ఉపాధ్యాయ లోకానికి చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవతావ్వన్ని చాటుకున్న పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే

**పాలకుర్తి నియోజకవర్గం, వార్తా వేదిక సూర్య, జనవరి:03:** హైదరాబాద్ నుంచి తన నియోజకవర్గం పాలకుర్తికి వస్తున్న సమయంలో జనగామ ఫ్లైఓవర్ దగ్గర రోడ్డు ప్రమాదం జరిగిందని గమనించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తక్షణమే తమ వాహనాన్ని ఆపి క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులను పరామర్శించడం ప్రమాదస్థలంలో గాయపడినవారి వద్దకు వెళ్లి వారి పరిస్థితిని తెలుసుకున్నారు. 108 అంబులెన్స్ కు స్వయంగా ఫోన్ చేసి సత్వరమే అక్కడికి చేరుకోవాలని కోరారు. అంబులెన్స్ వచ్చే వరకు వారు అక్కడే ఉండి, బాధితులకు తక్షణ అవసరమైన సహాయం అందించారు. క్షతగాత్రులను జనగామ ఏరియా హాస్పిటల్‌కు పంపించి, సంబంధిత డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.

యశస్విని ఝాన్సీ రెడ్డి తనలో ఉన్న మానవతా దృక్పథాన్ని మరోసారి చూపించారు. ప్రజాప్రతినిధిగా మాత్రమే కాకుండా, సమాజానికి అవసరమైనప్పుడు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY





# విద్యాభివృద్ధికి కృషిచేసిన ఏకైక మహిళ సావిత్రిబాయి పూలే

### ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్

### మండల కేంద్రంలో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొలి మహిళా దినోత్సవ వేడుకలు



**మోటకొండూరు/వార్తా వేదిక సూర్య :** మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తొలి మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో, సావిత్రిబాయి పూలే చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణులంత పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ తండా పాండురంగయ్య మాట్లాడుతూ మహిళల అభ్యుదయం కోసం అహర్నిశలు శ్రమించి వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన ఏకైక మహిళ సావిత్రిబాయి అని కొనియాడారు. గొప్ప మహిళా సంఘసంస్కర్తగా,ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా, స్త్రీల విద్యాభివృద్ధి హక్కుల కోసం కృషి చేసిన తొలి తరం ఉద్యమకారిణి అన్నారు. మహిళలందరూ ఆమెను స్ఫూర్తి గా తీసుకొని,అన్ని రంగాలలో ముందుండాలని తెలిపారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీలు ఆమె త్యాగాన్ని గుర్తించలేదని, కాంగ్రెస్ పార్టీ వారి త్యాగాన్ని గుర్తించి వారి జయంతి రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించడం చాలా గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూట కొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగు శేఖర్ రెడ్డి ,ఆలేరు అసెంబ్లీ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జూకంటి మదు,కాంబోజు నాగరాజు మాజీ వార్డ్ మెంబర్, యువజన కాంగ్రెస్ నాయకులు వట్టిపల్లి మధు, కొల్లూరి రంజిత్, గవ్వల సిద్ధులు, బాల్ద మధు, ఆలేటి ఉమేష్, భూమండ ప్రశాంత్, శ్రీకాంత్, నవీన్, సాయికిరణ్, కాంగ్రెస్ నాయకులు వద్దెబోయిన జహంగీర్, రేగు బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకులు,సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

- ప్రతి ఖాతాదారుడు పీఎంజెజెబివై,పిఎంఎస్బివై ఇన్సూరెన్స్‌లు చేయించుకోవాలి
- ఎస్ ఎస్ టి కౌన్సిలర్ పురుగుల మల్లయ్య
- అపరిచిత వ్యక్తులకు వ్యక్తిగత వివరాలు తెలియ పరచకూడదు
- సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి కంప్లైంట్ చేయవచ్చు
- కెనరా బ్యాంక్ మేనేజర్ సి.శాంతరాజు




**మోటకొండూర్ (వార్తా వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండల పరిధిలోని కాటేపల్లి గ్రామంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ (ఎస్ఎస్‌టి)ఎన్జీవో ఆధ్వర్యంలో బ్యాంకులపై సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ టి కౌన్సిలర్ మల్లయ్య మాట్లాడుతూ బ్యాంకు ఖాతాలు కలిగి ఉన్న ప్రతి ఖాతాదారుడు పీఎం జె జె బి వై,పీఎం ఎస్ బి వై. సుకన్య సమృద్ధి యోజన,అటల్ పెన్షన్ యోజన మొదలైనవి బ్యాంకుల ద్వారా లబ్ధి పొందాలని అపరిచిత వ్యక్తుల నుండి వచ్చే ఫోన్ కాల్ గురించి వ్యక్తిగత వివరాలను ఓటీపీలను ఎవరికి తెలియపరచరాదని అన్నారు.

అనంతరం కెనరా బ్యాంకు మేనేజర్ సి.శాంతరాజు మాట్లాడుతూ ఆన్లైన్ మెసేజ్ లు వస్తుంటాయని అధిక వడ్డీకి ఆశపడితే సైబర్ నేరాల బారిన పడే అవకాశం ఉంటుంది కాబట్టి అపరిచిత వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు ఎవరికీ తెలియపరచరాదని ఓటీపీలు ఏ బ్యాంకు అధికారి కూడా ఫోన్లో అడిగారు కాబట్టి ఎవరికీ చెప్పకూడదు ఒకవేళ సైబర్ నేరాల బారిన పడితే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి వివరాలు తెలియ పరచాలని బ్యాంకుల ద్వారా కూడా ఎఫ్డి చేస్తే అధిక వడ్డీ చిన్న వ్యాపారస్తులకు ముద్ర లోన్లు ఇస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదర్ గౌడ్, ఎస్ ఎస్ టి కౌన్సిలర్ నోముల ప్రవీణ్,కారోబార్ కవిత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్యానల్ లాయర్స్, పారాలీగల్ వాలంటీర్లకు శిక్షణ






**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్తా వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ వారి ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు పిల్లల స్నేహ పూర్వక న్యాయ సేవల పథకంపై ఏర్పాటు చేసిన యూనిట్ సభ్యులకు రెండు రోజుల శిక్షణ కార్యాక్రమాన్ని భువనగిరిలోని పెన్షనర్స్ భవనములో ప్రారంభించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పారా లీగల్ వాలంటీర్లు న్యాయ సేవ సంస్థకు ప్రజలకు వారధిల ఉండి చట్టపరమైన ప్రజల హక్కుల సాధికారతకు దోహదపడాలని, ప్రభుత్వ వ్యవస్థలు ప్రజలకు చేరువలో ఉండేటట్లు మరియు శిక్షణను పూర్తి చేసుకొని నిస్వార్థంగ సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి వి. మాధవిలత పారా లీగల్ వాలంటీర్ల విధులు, వారి సేవల విధానాలు, బాలల సంరక్షణకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా అందించవలసిన సేవలు, బాలలకై ఏర్పాటుచేసిన పథకం అమలులో అందించవలసిన సేవలు, బాధ్యతల గూర్చి వివరించారు. కార్యక్రమంలో భువనగిరి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు బి. హరినాథ్, కె. జయ, న్యాయవాది ఎన్. రమేష్ కుమార్, భువనగిరి జైలు సూపరింటెండెంట్ నెహ్రు, చీఫ్ న్యాయ సహాయ న్యాయవాదులు ఎస్. జైపాల్, డిప్యూటీ న్యాయ సహాయ న్యాయవాదులు జి. శంకర్, సహాయ న్యాయ సహాయ న్యాయవాదులు ఎన్. రాజశేఖర్, జి.నాగరాజు, ప్రకాశ్ రెడ్డిలు రాజ్యాంగం, దత్తత, జ్యూవెనిల్ జస్టిస్ చట్టం, క్రిమినల్ చట్టాలు, ఖైదీల హక్కులు, సంబంధిత చట్టాలు, మహిళలపై లైంగిక వేధింపులు –శిక్షలు, ఆస్థి హక్కులు మొదలగు చట్టాలపై శిక్షణ అంద చేసారు. కార్యక్రమంలో వివిధ వర్గాల నుండి పారా లీగల్ వాలంటీర్లుగా గుర్తింపబడిన అభ్యర్థులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అయ్యప్ప స్వామి పూజా కార్యక్రమాలు

### పాల్గొన్న గుండాల మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తిని స్వామి గౌడ్ ఆలేరు ఎక్స్ ప్రజాశాంతి ఎమ్మెల్యే క్యాండేట్ అభ్యర్థి దంతూరి భాస్కర్ గౌడ్



**గుండాల, వార్త వేదిక సూర్య జనవరి శుక్రవారం 03:** గుండాల మండల కేంద్రానికి చెందిన అయ్యప్ప స్వామి మల్కాజ్గిరి ఓల్డ్ సప్తె కూడా సంతోషిమాత మందిరంలో అత్యంత భక్తిశ్రద్ధలతో మాల ధారణ గావించి ఈరోజు మాల విరమణ కార్యక్రమం సందర్భంగా పూజా కార్యక్రమాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో బంధుమిత్రులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలేరు ప్రజాశాంతి ఎమ్మెల్యే అభ్యర్థి దంతూరి భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ ద్వారా మంచి లాభాలు కలుగుతాయని పలు ఆరోగ్య సమస్యలు కూడా దూరమవుతాయని తెలిపారు నవీన యుగంలో సనాతన ధర్మాన్ని ప్రచారం చేయడం చాలా ముఖ్య మంత్రి తెలిపారు దైవచింతన మానవాళికి ఎంతగానో అవసరమని తెలియజేశారు నేటి యువతరం సంస్కృతి సంప్రదాయాలను కాపాడాలని భావితరాల అభివృద్ధికి హిందూమత అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో గుండాల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తిని స్వామి గౌడ్ దంతూరి నరేష్ గౌడ్ మరియు తదితర బంధుమిత్రులు పాల్గొని స్వామివారి యొక్క కృపా కటాక్షాలు మరియు ఆశీర్వచనాలు పొందినట్లు తెలియజేశారు.

## కాలమానిని ఆవిష్కరించిన మాజీ శాసనమండలి

### ప్రధాన ప్రతిపక్ష నేత సిరికొండ మదనాచారి

**సంస్థాన్ నారాయణపురం జనవరి 3 వార్త వేదిక న్యూస్:** 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలంగాణ తొలి శాసనసభాపతి శాసన మండలి ప్రధాన ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారీ గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సంస్థాన్ నారాయణపురం విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నాయకులు పెద్దలు మధుసూదనాచారి గారు విశ్వ బ్రాహ్మణుల అభివృద్ధి కోసం సహకారం అందిస్తానని చెప్పారు విశ్వబ్రాహ్మణులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా కలిసిన వారిలో సంఘం రాష్ట్ర నాయకులు కొండపర్తి బాల బ్రహ్మచారి గారు సంఘం మండల శాఖ అధ్యక్షులు దాసోజు వెంకటేశ్వర్లు జిల్లా నాయకులు చల్లేటి యాదగిరి చారి గారు మండల ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటేశ్వర్లు గారు మండల ఉపాధ్యక్షులు వజ్రాల వెంకటాచారి కొండోజు విజయ్ కుమార్ చారి మహేశ్వరం నాగభూషణ చారి సంబోజు సురేష్ చార కూరెళ్ల జలంధరాచారి గుంటూజు కుమారస్వామి చారి గారు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు విప్ బీర్ల ఎమ్మెల్యేని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణపల్లి వాసులు





**వార్తవేదిక సూర్య జనవరి శుక్రవారం 03 :** ఆలేరునియోజక వర్గంలోని తన నివాసంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన బ్రాహ్మణపల్లి వాసులు నేతలు మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు ఆలేరు కేంద్రంలో మాట్లాడారు కాలం అనంత మైనదని, కాలానికి అంతం లేదు, క్షణాలు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలుగా, మనం కాలాన్ని విభజించి లెక్కలు వేసుకొని కొత్త సంవత్సరం, వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు వుట్ల బిక్షం, మాజీ సర్పంచ్ ముత్యం యాదయ్య, పెండెం సత్య నారాయణ, గోపాల్,ముత్యం శ్రీనివాస్ ,రాపోలు అశోక్,మరోజు సత్తయ్య,సరబోజు వెంకటేశ్వర చారి, తదితరులు పాల్గొన్నారు.



## పల్లెపహాడ్ జడ్‌పిహెచ్‌స్ పాఠశాలలో ఉపాధ్యాయుడు గా పనిచేయడం నా అదృష్టం

**ఆత్మకూర్ (ఏం జనవరి 4 (వార్త వేదిక సూర్య):** ఈ రోజు గతంలో పల్లెపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యావాలెంటరీగా విధులు నిర్వహించి డిఎస్సీ 2024 ద్వారా అర్హత సాధించి ఉద్యోగం పొంది ప్రస్తుతం ఎంపియుపిఎస్ మొరిపిరాలలో లాంగ్వేజ్ పండిట్ గా విధులు నిర్వహిస్తున్న మజ్జిగ బాలరాజుని వారి సేవలను గుర్తించి శాలువాతో సన్మానం జరిగింది. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ పల్లెపహాడ్ జిల్లా పరిషత్ పాఠశాలలో పనిచేయడం ద్వారా ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉద్యోగం పొందాలని ఆసక్తి పెరిగిందని అలాగే ఉపాధ్యా వృత్తి ద్వారా విద్యార్థులను సమాజానికి ఉపయోగపడే విధంగా తయారుచేసే మంచి అవకాశంగా భావించనని అన్నారు. ఈ కార్యక్రమంలో బిటిఎఫ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవీందర్ ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - బిజెపి మహిళా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర

### తహసిల్దార్ దామోదర్‌కు సన్మానం

**ఆలేరు నియోజకవర్గం /వార్తా వేదిక సూర్య:** రాజపేట తహసిల్దార్ కార్యాలయానికి పలు సర్టిఫికెట్ల కోసం, సమస్యల పరిష్కారానికి వచ్చిన మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా బిజెపి మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి చంద్ర కోరారు. శుక్రవారం మహిళా బృందంతో కలిసి ఆమె తహసిల్దార్




దామోదర్ ను శాలువాతో సత్కరించి మాట్లాడారు. ఇంటి వద్ద, వ్యవసాయ భూమి వద్ద, ఇతర వ్యాపారాలలో మహిళలు బిజీగా ఉంటున్న కారణంగా తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన మహిళలకు వెంటనే మొదటి ప్రాధాన్యత ఇచ్చి వారికి అవసరమైన సర్టిఫికెట్లు అందజేసి సమస్యలు పరిష్కరించి జాప్యం చేయకుండా పంపాలన్నారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన తహసిల్దార్ కు ఆమె కృతజ్ఞతలు చెప్పారు.

## బెల్లం టీ స్టాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట,జనవరి 3 (వార్తావేదిక సూర్య):** బెల్లం టి తాగడం వల్ల రోగ నిరోధక శక్తితో పాటు శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి పెరుగుతుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. రామన్నపేట మండల కేంద్రంలో లక్ష్మా రెడ్డి ఏర్పాటుచేసిన బెల్లం టీ స్టాల్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. బెల్లం టి వల్ల జీర్ణ వ్యవస్థ పనితీరు కూడా మెరుగు పడుతుందని చెప్పారు.సాధారణ టీతో పోలిస్తే బెల్లం టీ వల్ల చాలా ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. బెల్లం టి వల్ల గ్యాస్ ఉబ్బరం పూర్తిగా తగ్గిపోతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి, జినుకల ప్రభాకర్, పున్న వెంకటేష్, ఆకవరపు మధుబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బట్టే సంతోష్



కుమార్,పట్టణ అధ్యక్షుడు ఎండి జమీరుద్దీన్,గుత్తా నర్సిరెడ్డి, గోదాసు పృధ్వీరాజ్, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎండి రెహాన్,జెల్ల వెంకటేష్,మదూరు జ్యోతి, బత్తుల కృష్ణ, వనం చంద్రశేఖర్,కక్కిరేణి విజయ్,గంపల రామచంద్రారెడ్డి, రామిని రమేష్, నల్ల వెంకటరెడ్డి, కోట సుధాకర్,ఎండి అక్రమ్, గొలుసుల ప్రసాద్, కొమ్ము శేఖర్, బత్తుల నవీన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వాకిటి అనంతరెడ్డి

**వలిగొండ వార్తా వేదిక సూర్య జనవరి 3 న్యూస్:** భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి.కాంగ్రెస్ పార్టీ.యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి శుక్రవారం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు అలాగే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వాకిటి అనంతరెడ్డి మాట్లాడుతూ 2025 నూతన సంవత్సరంలో ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి భువనగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లాలని ఆకాంక్షించారు.








## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 194వ జయంతి

**రామన్నపేట, జనవరి 3 ( వార్త వేదిక సూర్య):**
రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘ సంస్కర్త, భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయిని,రచయిత్రి, నిమ్న వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వీర వనిత కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్త జ్యోతిరావు పూలేతో కలసి 1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించారని కుల వ్యవస్థకు, పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం తమ సామాజిక బాధ్యతగా ఆ దంపతులు విశ్వసించారు. తొలితరం మహిళా ఉద్యమకారిణి అని వారు అన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ యం. లక్ష్మి, మాజీ యం పి పి నాగటి ఉపేందర్, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, పెరుమండ్ల నవీన్ కుమార్, నాగటి రవి, సుర్వి రమేష్ గౌడ్, సుర్వి నరేష్ గౌడ్, నోముల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు


**వలిగొండ, జనవరి 3(వార్తా వేదిక సూర్య)**
వలిగొండ మండల కేంద్రంలోని గ్రంథాలయంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 193 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు నిమ్మ వర్గాల అభ్యున్నతి కోసం కృషిచేసిన జ్యోతిరావు పూలే సతీమణి కుల మత భేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిణి సావిత్రిబాయి పూలే అని వారు గుర్తు చేశారు వితంతు



బ్రాహ్మణ మనువాద వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని నడిపిన మన దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని వారన్నారు ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం మండల అధ్యక్షుడు సాయిని యాదగిరి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రామ్ చందర్ దుబ్బ దానయ్య కొండూరు సాయి ఆంజనేయులు మధు అశోక్ అంజయ్య చంద్రశేఖర్ రాఘవేందర్ శ్రీకాంత్ నరసింహ తదితరులు పాల్గొన్నారు

## ఎన్ ఎస్ యు ఐ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి 3(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని టైమ్స్ జూనియర్ కళాశాలలో ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి ఎండీ. మసూద్ ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే 193వ



జయంతి నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి సురుపంగ చందు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అయినటువంటి సావిత్రిబాయి పూలే జయంతి రోజున తెలంగాణ ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయురాల దినోత్సవం గా ప్రకటించడం హర్షనీయమని, సావిత్రిబాయి పూలే తన జీవితాంతం మహిళలందరూ చదువుకోవాలని కృషి చేసి జ్ఞానాన్ని పంచిన గొప్ప మహనీయురాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్ళు, విద్యార్థినీలు, ఎన్ ఎస్ యు ఐ భువనగిరి అసెంబ్లీ అధ్యక్షులు బొల్లేపల్లి వినయ్, ఎండి. జలీల్, అలీమ్, మణి, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**మోత్కూర్ వార్త వేదిక జనవరి 03 :** శుక్రవారం బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి సావిత్రి భాయి పూలే ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు మోత్కూరులో మహాత్మ జ్యోతిరావు పూలే చౌరస్తా వద్ద సావిత్రి భాయి పూలే 194 వ, జయంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్త్రీ సమాజం కోసం నిరంతర కృషి చేయడంతో పాటు భారతదేశంలో మొట్ట మొదటి ఉపాధ్యాయురాలుగా పనిచేసిన ఆదర్శమూర్తి సావిత్రిభాయి పూలే ఆమె సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, స్థానిక నాయకులు సకినాల వివేక్ దామరోజు సత్యనారాయణ చారి, బత్తిని ప్రభాకర్ , భిక్షపతి, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ సంస్థాన్ నారాయణపురం మండల పార్టీ అధ్యక్షుని ఎన్నికల అభిప్రాయ సేకరణ

**సంస్థాన్ నారాయణపురం, (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని బీజేపీ మండల కార్యాలయంలో ఆ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం మండల స్థాయిలో అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు సుర్వి రాజు గౌడ్ అధ్వర్యంలో నిర్వహించడం జరుగినది.
ఈ కార్యక్రమానికి రాష్ట్ర పార్టీ నుండి అబ్జర్వర్ గా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ నాయక్ గారు, ఎన్నికల అధికారిగా గుజ్జుల సురేందర్ రెడ్డి గార్లు పాల్గొని మాట్లాడుతూ బీజేపీ పార్టీలో మాత్రమే సామాన్య కార్యకర్తకు కూడా అత్యంత ఉన్నతమైన స్థానం లభిస్తుందని, కార్యకర్తలే పార్టీ యొక్క బలమని ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గ్రహించాలని అన్నారు.



ఈ సంస్థాగత ఎన్నికలలో గెలిచినవారు పార్టీ కార్యకర్తలందరిని కలుపుకొని పనిచేసి స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా పనిచేయాలని నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో దాసోజు బిక్షమా చారి,బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,భాస్కర నర్సింహా వంగరి రఘు,సాగర్ల లింగయ్య, దాసోజు వెంకటాచారి, నందగిరి జగత్ కుమార్,సంగిశెట్టి లక్ష్మినారాయణ, జక్కర్తి బిక్షం,బండమీది కిరణ్, గొల్లూరి యాదగిరి,ఉప్పాగుల గిరిబాబు గౌడ్,సంపతి సుధాకర్ రెడ్డి,సుర్వి వెంకటేష్ గౌడ్,కోడూరు బీరప్ప,ఆంగోతు హాతీరామ్ నాయక్,ఏనుగు బుచ్చి రెడ్డి,గూడూరు ఇంద్రసేనా రెడ్డి,కట్కూరి వెంకటేష్,బూస శీను,నర్రి నర్సింహా, గోధుమగడ్డ వెంకట్ రెడ్డి,గూడూరు మంజునాథ్ రెడ్డి,సుర్వి లింగస్వామి గౌడ్,సూరపల్లి శివాజీ, చిలువేరు వెంకటేష్,ఆత్కూరి రాములు, ఈడుగు నాగరాజు,సుర్వి సురేష్ గౌడ్,గోధుమగడ్డ జంగారెడ్డి,వంటల గణేష్ యాదవ్,గొల్లూరి సాయి సాగర్,జర్పుల వినోద్ నాయక్,తంగేళ్ల సత్తయ్య,కొర్ర నరేందర్,పార్టీ క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## అబ్బాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండలస్థాయి క్రీడాపోటీలు

### ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు ఆహ్వానం అందజేత

**గుండాల, వార్త వేదిక సూర్య శుక్రవారం 03 :** జనవరి సుద్దాల గ్రామంలో మండలస్థాయి క్రీడలు వాలీబాల్ కబడ్డి మన ఊరు మన ఆట మన పాట మరియు చాలా సంతోషం. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ క్రీడలతో యువతకు మానసిక ఉల్లాసం.నూతన సంవత్సర,సంక్రాంతి పండుగ సందర్భంగా భారతీయ సంస్కృతి సంప్రదాయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరిది పోటీలు మన తెలుగువారి సాంప్రదాయమని మరియు వాటిని కొనసాగించుట మన బాధ్యత అని తెలియజేశారు స్కూల్ ఆధ్వర్యంలో క్రీడల



టోర్నమెంట్ లో పాల్గొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు ఆడటం వల్ల క్రీడాకారులకు మానసిక ఒత్తులు దూరమవుతాయని, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని ఇలాంటి క్రీడలను ప్రోత్సహిస్తున్న అబ్బాస్ పౌండేషన్ వారిని,కమిటీ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు అబ్బాస్ పౌండషన్ మబ్బు మహేష్, చైర్మన్ ,మబ్బు మహేష్ వైస్ ఛైర్మెన్ బత్తిని భరత్ ,యూత్ ఉపాధక్షులు యామగాని చందు కమిటీ సలహాదారులు బండారి రమేష్ ,కమిటీ సలహాదారులు బాకీ పరుశరామ్ యాదాద్రి యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు,క్యాసగాళ్ల చందు,మదర్ డైరీ చైర్మన్ ,గుడిపాటి మధుసూదన్ రెడ్డి తదితరులుపాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వీరన్నగుట్టలో హనుమాన్ మాల విరమణ

**వార్త వేదిక సూర్య జనవరి శుక్రవారం 03:గుండాల**
వీరన్న గుట్ట నుండి కొండగట్టుకు బయలుదేరడం జరిగింది ఘనంగా వీరన్న గుట్టలో 21 రోజు దీక్ష పూజ కార్యక్రమంలో హనుమాన్ మాల విరమణలో పాల్గొన్న ముఖ్య అతిధిలు బంధుమిత్రులు మరియు స్నేహితులు...
శ్రీ ఆంజనేయ స్వామి మాల 21 రోజుల పాటు మండల దీక్ష స్వీకరించి ఎంతో నియమ నిష్టలతో స్వామివారికి నిర్వహించి నేటి కాలంలో పరుగుల జీవనంలో లో ఒక బృందంగా ఏర్పడి దీక్షలు స్వీకరించేవారు చాలా అరుదుగా ఉంటున్నారు.
అందులో భాగంగా శ్రీ హనుమాన్ దీక్ష 21 రోజుల పాటు స్వామి దీక్ష నియమాలు కఠినంగా పాటించి హనుమాన్ యాత్ర గావించి ఆ స్వామి దయ వల్ల ఎన్ని ఆటంకాలు ఒడిదుడుకులు ఎదురైనా సంకల్పం గొప్పది అయితే దాని తాలూకు కర్తవ్యం అదే నెరవేరుతుందని ఈ విధంగా గొప్ప సంకల్పానికి నాంది పలికి దిగ్విజయంగా హనుమాన్ యాత్ర



కు సిద్ధమైన టీం బృందానికి కృతజ్ఞతలు.
ఎందుకు ఇంత విశేషంగా చెప్పదలుచుకున్న అంటే ఇటువంటి దీక్షలు స్వీకరించడం వల్ల యువతలో భక్తిభావం నెలకొని దాని తాలూకు వల్ల వచ్చే క్రమశిక్షణతో కూడిన ఆత్మవిశ్వాసం మనం జీవన కాలంలో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితులనైనా ఒక విధమైన ఆధ్యాత్మిక భావనతో దేవుడు ఉన్నాడు అన్న ఒక సానుకూల దృక్పథం ఏర్పడి బలమైన మానసిక స్థితి చేకూరుతుందని. తద్వారా జీవన కాలంలో ఎదురయ్యే ఎటువంటి పరిస్థితులనైనా మనకు అనుకూలంగా మలుచుకుని సత్ప్రవర్తనతో దృఢమైన వ్యక్తిత్వం ఏర్పడుతుందని 21రోజులు పుజ కార్యక్రమంలో హనుమాన్ ఇరుముడి కార్యక్రమంలో వీరన్న గుట్టగురు స్వామి వేముల సురేష్ గౌడ్ కి సన్మాన కార్యక్రమం ఈ కార్యక్రమంలో స్వాములు రమేష్ చారి భాస్కర్ కిరణ్ రాము విక్కి ప్రతీప్ తీష్ విగ్నేశ్వర్ భక్తులు కూడా పాల్గొని తీర్థప్రసాదం లు స్వీకరించి స్వామివారి అనుగ్రహం పొందారు.

## బీసీ సంఘం ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 3(వార్త వేదిక సూర్య):**
సామాజిక సంఘసంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి, చదువుల తల్లి, సావిత్రిబాయి పూలే 194వ జయంతి కార్యక్రమాన్ని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ.. మన దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని జరుపుకోవడం మనకు ఎంతో గర్వంగా ఉందని. అలాంటి మహనీయుల జయంతి కార్యక్రమాలను జరుపుకొని, వారి ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలని.. మహనీయుల ఆశయాలను మనమంతా ముందుకు తీసుకువెళ్లాలని కార్యక్రమానికి వచ్చిన నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో.. బిసి సంఘం ప్రధాన కార్యదర్శి కాదురి అచ్చయ్య ,ఉద్యోగ సంఘాల రాష్ట్ర నాయకులు మాటూరు అశోక్, మాజీ ఎంపీపీ అతికం లక్ష్మీనారాయణ గౌడ్, బోనగిరి నియోజకవర్గం బిసి సంఘం నాయకులు సాబన్ కార్ వెంకటేష్, యాదగిరిగుట్ట మండలం అధ్యక్షులు అశోక్ చారి, తుర్కపల్లి మండల అధ్యక్షులు ఎరుకల వెంకటేష్ గౌడ్ ,మున్సిపల్ కౌన్సిలర్ పంగి రెక్కల స్వామి, మాజీ కౌన్సిలర్ దేవరకొండ నరసింహ చారి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కూర వెంకటేశ్, పిట్టల బాలరాజ్, కాలేరు వినోద్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బీసీ కుల సంఘ నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పనిచేయాలి

### - జిల్లా విద్యాధికారి కే సత్యనారాయణ

**వలిగొండ (వార్త వేదిక సూర్య) జనవరి 3:**
ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పని చేయాలని జిల్లా విద్యాధికారి కేసత్యనారాయణ అన్నారు రాష్ట్ర ప్రభుత్వం సావిత్రి బాయి పూలే జన్మదిన పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కూడా ఆయన అన్నారు సంఘసంస్కర్త మహిళల విద్య కోసం మొట్టమొదటగా దేశంలోనే బాలికల పాఠశాలను స్థాపించి విద్యాభ్యాసం చేసిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు



సావిత్రిబాయి పూలే అని ఆయన అన్నారు పూలే జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళ ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రభుత్వం ప్రకటించడం సంతోషకరమని ఆయన అన్నారు అలాగే ఉపాధ్యాయులు సామాజిక స్పృహతో పనిచేసి విద్యార్థులను ఉన్నత స్థాయికి తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించాలని కూడా ఆయన సూచించారు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించడంలో క్రియాశీలక పాత్ర పోషించి అంకితభావంతో పనిచేయాలన్నారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సత్యనారాయణ సన్మానించారు ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుంకోజు భాస్కర్ అధ్యక్షతన వహించగ ఉపాధ్యాయులు జే విజయనిర్మల సిహెచ్ కవిత ఏ చంద్రకళ వై విమల కే లక్ష్మి ఎం శారద నాగేందర్ సైదా రెడ్డి శ్రీనివాస్ మల్లేశం జిలాని వెంకటేశం వెంకటేశ్వర్లు లింగయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

## సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వం ప్రకటించిన జాతీయ మహిళా ఉపాధ్యా య దినోత్సవాన్ని స్థానిక సాధన ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పాఠశాల కొరస్పాండెంట్ జిట్టారెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి భారత దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలని సంఘసంస్కర్త ఆడపిల్లల విద్య కోసం నిరంతరం పాటుపడిన మహిళా చైతన్య మూర్తి సామాజిక ఉద్యమకారుని అని నివాళులర్పించారు. ప్రిన్సిపల్ జిట్టా సంగీత మాట్లాడుతూ లింగ విభక్ష కుల అసమాన తలపై సావిత్రి బాయి పూలే చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుట్ట రవి, మలిపెద్ది



వెంకటరెడ్డి, స్వప్న అల్లకొండ స్వప్న సొల్లేటి భవాని తదితరులు పాల్గొన్నారు.



## అణగారిన వర్గాల బతుకులను మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే

### - టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి 3(వార్త వేదిక సూర్య):**
సావిత్రీబాయి పూలే 194 జయంతి కార్యక్రమం స్థానిక జగదేపూర్ చౌరస్తా వద్ద జ్యోతిరావు పూలే విగ్రహం ముందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిసిసి డెలిగేట్ సభ్యులు తంగెళ్లపల్లి రవికుమార్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల బతుకులు మార్చిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని అన్నారు. భారతదేశ మొదటి ఉపాధ్యా యురాలుగా మహిళ లోకానికి ఎన్నో గొప్ప సేవలందించిన త్యాగమూర్తి సావిత్రిబాయి



పూలే అని పేర్కొన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతి జనవరి 3వ తేదీని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించిన తెలంగాణ సర్కార్లిబి తెలంగాణ రాష్ట్రంలోని మహిళా ఉపాధ్యాయినిలకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి గారి సారధ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం సముచితంగా గౌరవించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర నాయకులు బట్టు రామచంద్రయ్య, టి పి సి సి మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ రఫీ ఉద్దీన్ గౌరీ , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల ఆది నారాయణ, మాదాస్ గోవర్ధన్, భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ గంగా భవాని, రఘుబాబు, మండల కాంగ్రెస్ నాయకులు జిన్నా మల్లేష్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, , మైనారిటీ నాయకులు షేక్ షానూర్ బాబా, కిష్టయ్య తదితరులు పాల్గొని నివాళులర్పించారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చదువులతల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** శాలిగౌరారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద శుక్రవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అన్నెబోయిన సుధాకర్ ఆధ్వర్యంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ మహిళా సాధికారతకు మార్గదర్శకు రాలు,భారత తొలి మహిళా గురువు సావిత్రిబాయి పూలే, సామాజిక సమానత్వం, విద్యా హక్కు కోసం నిరంతరం పోరాడిన ఆమె జీవితం మనకు స్ఫూర్తి దాయకమని,మహిళల హక్కులు మరియు సమాజ ప్రగతికి ఆమె చేసిన కృషి ఎన్నటికీ మరువ లేనిదని కొనియాడుతూ వారి భావజాలాన్ని మనం ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మాజీ వైస్ యంపీపి భూపతి అంజయ్య,మాజీ సర్పంచ్ లు గన్నపురెడ్డి లక్ష్మారెడ్డి,అల్లి సైదులు,మాజీ యంపిటీసి నోముల జనార్ధన్ యాదవ్, జిల్లా నాయకులు పెరుమాండ్ల నరేష్,మండల అధికార ప్రతినిధి బోడ విజయ్, మండల సహాయ కార్యదర్శి నిమ్మల క్రిష్ణ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బోడ దానయ్య,పడాల రమేష్,మండల నాయకులు నరహరి,వేముల ఇద్దయ్య,కడారి అంజయ్య,రాచకొండ యాదగిరి,అడ్లూరు కంటెస్టెడ్ యంపిటీసి గరిగంటి శంకర్,జాలోనిగూడెం,లింగోటం గ్రామ శాఖ అధ్యక్షులు బంటు బీరప్ప,లోడె సత్తయ్య,నాయకులు ఎల్లంకి సైదులు, వెంకన్న,బోడ సైదులు తదితరులు పాల్గొన్నారు.





## నల్గొండ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** ఆర్డీవో కార్యాలయంలో సావిత్రిబాయి పూలే 194వ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నల్గొండ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. భారత దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అన్నారు. పురుషాధిక్య ప్రపంచంలో స్త్రీ విద్య కోసం, అణగారిన, పీడిత వర్గాల కోసం పాఠశాలలు నెలకొల్పి



జీవితాన్నే ధారపోసి పోరాడిన ధీరవనిత సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ కార్యక్రమం లో నల్లగొండ ఆర్డీవో అశోక్ రెడ్డి, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు మిరియాల యాదగిరి బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పున్న రవీందర్ జిల్లా కోశాధికారి జెర్రిపోదుల రమేష్ గౌడ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగిలిన కృష్ణ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు భరద్వాజ్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మున్నాస శివ కర్నాటి మత్స్యగిరి పి మోహన్ బక్కతట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## నల్గొండలో సావిత్రి బాయిపులే జయంతి వేడుకలు

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** సామజిక రాజకీయ ఆర్థిక అసమానతలకు విరుగుడు విద్య మాత్రమే నని కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున అన్నారు. ఈరోజు కె వి పి ఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డికొమురయ్య భవనంలో సావిత్రి బాయిపులే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్బంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. మణుధర్మశాస్త్రం శాసనంగా ఆరోజుల్లో వేదాలు చదివితే నాలుక తెగ్గొసేదని, వింటే చెవులలో సిసం పోషరాణి అంతిమంగా నిమ్నజాతులకు విద్యకు దూరం చేశారని అన్నారు. విద్యా



లేకుంటే అజ్ఞానులుగా బానిసలుగా మూఢచ్చారులుగా ప్రజలను ఉంచడమే బ్రహ్మణ ఆధిపత్య కులాల శాసనం అన్నారు.

అది గ్రహించిన మహాత్మా జ్యోతిభపులే సావిత్రి బయికి చదువులు నేర్పించి,పాఠశాలని స్థాపించి, స్త్రీలకు విద్యానందించిన దిశాలి విరవనితా సావిత్రి బాయి పూలె అన్నారు. అవమానాలు ఎన్ని ఎదురయినా వెనుకడుగు వేయలేదున్నారు. నేటి పాలకులు భారత రాజ్యాంగం ప్రకారంగా నిర్భందా ఉచిత విద్యా అందించుటకు బడ్జెట్ కేటాఇంపు చేయడం లేదని అన్నారు. సావిత్రి బాయి పూలె ఆశయాలు సాధించుటకు ప్రతి ఒక్కరు సిద్ధం కావాలన్నారు.

ఈ కార్యక్రమం లో కె వి పి ఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నర్సింహా బొల్లు రవీందర్. నాయకులు పరిపూర్ణాచారీ ఏరపుల యాదయ్య పుప్పాల మట్టయ్య పాలడుగు ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల బకాయిలు 4వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలి

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** ఎస్సీ ఎస్టీ బీసీ ఈబిసి మైనార్టీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాల ఫీజు బకాయిలు 4వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి అనంతరం 8 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డీవోకు అందజేశారు, ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ లు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ బీసీ అండ్ ఈ బి సి మైనార్టీ విద్యార్థుల గత రెండు సంవత్సరాల ఫీజు బకాయిలను 4వేల కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా ఇంజనీరింగ్. పీజీ. డిగ్రీ ఇంటర్ .తదితర కాలేజీ కోర్సులు చదివే బిసి ఈ బీసీ విద్యార్థుల పూర్తి ఫీజు మంజూరు చేసి కాలేజీ విద్యార్థులకు సంవత్సరానికి 20వేల కాలర్ షిప్ ప్రతి విద్యార్థికి మంజూరు చేయాలన్నారు,, ఇంటర్మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్మెంట్ రేటు రూపాయలు 1800 నుండి 15వేల రూపాయలకు పెంచి. మొత్తం ప్రభుత్వమే మంజూరు చేయాలని అదేవిధంగా విదేశీ విద్యకు అమెరికా ఇంగ్లాండ్. కెనడా. ఆస్ట్రేలియాలో చదివే విద్యార్థులందరికీ 20 లక్షలు అందించాలన్నారు, బిసి స్టడీ సర్కిల్ బడ్జెట్ కు 200 కోట్లకు పెంచి అన్ని ఉద్యోగాల్లో పోటీ పరీక్షలకు కోచింగ్ తీసుకునే వారికి నెలకు 5000 ఇవ్వాలన్నా రు, బీసీ కాలేజ్ హాస్టల్ గురుకుల పాఠశాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు, ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మునాస ప్రసన్న కుమార్. బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోశాధికారి జేరిపోతుల రమేష్ గౌడ్ .బీసీ అధికార ప్రతినిధి పుట్ట వెంకన్న గౌడ్ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు పున్నా రవీందర్ జిల్లా కార్యదర్శి వల్ల కీర్తి శ్రీనివాస్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పగిళ్ల కృష్ణ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెబోయిన సతీష్ యాదవ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నూరు భరద్వాజ్ టౌన్ యూత్ ప్రెసిడెంట్ మునస శివ కర్నాటి మచ్చ గిరి పి మోహన్ బక్కతట్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీల విద్యా కొరకు పాఠశాలలు స్థాపించిన దీర వనిత సావిత్రి బాయి పూలె ఆశయాలు సాధిద్దాం...

**పాలడుగు ప్రభావతి ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి**

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** అణగారిన వర్గాల, స్త్రీల విద్యా కొరకు బ్రాహ్మణ ఆధిపత్యం పైన పోరాడి పాఠశాలలు స్థాపించిన దీరా వనిత సావిత్రి బాయి పూలె అన్నారు. వారి ఆశయాలు సాదించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి పిలునిచ్చారు. శుక్రవారం ఐద్వా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నల్గొండ దొడ్డికొమురయ్య భావనంలో సావిత్రిబాయి పూలె 194 వ జయంతి వేడుకలను ఘణంగా నిర్వహించారు. ఈ సందర్బంగా ప్రభావతి మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపలని ప్రకటించడం హర్షించదగ్గ విషయమని ఐద్వా తరుపున ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. తరతరాల చీకటిని తరిమి వెలుతురై ఉదయించిన అఖండ అక్షర జ్యోతి, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అన్నారు.

మహిళ హక్కులే మానవహక్కులని నినదించి సనాతన, ఛాందస, మత, సాంఘీక మూఢ దూరచారాల నిర్మూలనకై ఉద్యమించిన సామాజిక వైతాళికురాలు సావిత్రిబాయిపులే అని కొనియాడారు. సామాజిక మార్పుకి, చైతన్యానికి, లింగ సమా నత్వానికి విద్యనే ఆయుధమని భావించి మహిళా వెనుకబాటుకు విద్యలేకపోవడమే కారణమని గ్రహించి, విద్యావ్యాప్తికి అజన్మాంతం కృషి చేసిన గొప్ప మహనీయురాలు అన్నారు. ఎన్ని అవంతరాలు ఎదురయినా వెనుకడుగు వేయలేదున్నారు.సత్యశోదక్ సమాజ్ లో చేరి మహిళా లపైన జరుగుతున్నా వివక్ష, అంటరానితనం,



సతీషహాగమనం కు వ్యతిరేకంగా పోరాడిన దిరావనితా సావిత్రి బాయి పూలె అన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యా యురాలిగా, రచయితగా, సంఘసంస్కర్తగా సమాజ అభ్యున్నతి కోసం సమసమాజ స్థాపన కోసం ఆమె చేసిన పోరాటం చారిత్రా త్మకమని, భవితరాలు ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు.

సావిత్రిభాయి పూలే ఆశయ స్వప్నాల్ని నెరవేరుస్తామని భారత రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాథమిక హక్కుగా పొందుపరిచిన విద్యను అందరికి అందేలా కృషి చేస్తాంమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు కొండా అనురాదా, జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి, జిల్లా కమిటీ సభ్యులు జంజిరాల ఉమా, ట్రస్ట్ కన్వీనర్ మేకల వరుణ, నాయకురాలు పుప్పాల పుష్ప,శైలజ, లక్ష్మి, భాగ్యమ్మ, మరియమ్మ, రాణి కమల తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆదర్శాలను కొనసాగించాలి

**- దండెంపల్లి సరోజ**

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** అనాదికాలంగా వస్తున్న దురాచారాలను ఎండగడుతూ భావిభారత మహిళలకు అక్షర జ్ఞానం నేర్పిన సావిత్రిబాయి పూలే ఆశయాలు కొనసాగించాలని అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ దండంపల్లి సరోజ అన్నారు. శుక్రవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా కతాల్ గూడ ప్రాథమిక పాఠశాల లో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మరియు కతాలగూడ ప్రాథమిక పాఠశాల మహిళా టీచర్లకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారం మహిళలకు చదువు ఎందుకు అంటూ పురుష అహంకార ధోరణితో మరుగున పడిన స్త్రీ జాతి సమాజానికి దిక్సూచి గా నిలిచిన వీర వనిత సావిత్రిబాయి పూలే అని అన్నారు.మురికి కూపంలో మగ్గిపోతూ వంటింటి కుందేలుగా మార్చిన మహిళలను



అక్షరాలు నేర్పించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దినారనికొనియాడారు. పేదల బ్రతుకు చీకట్లను పారద్రోలి వెలుగు రేఖలతో మిరిమిట్లు గొలిపే అక్షరాలు నేర్పి అఖండఖ్యాతిని ప్రపంచ నలుమూలల వ్యాప్తింపజేసిన అపర మేధావి సావిత్రిబాయి పూలే అని అన్నారు.అక్షరం యొక్క ఆవశ్యకతను గుర్తించి మహిళల చదువుకు పునాదిలేసిన మొదటి చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆదర్శాలను నేటి సమాజం కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనేక సామాజిక సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు జనవరి 3 సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని అనే అనేకమార్లు విజ్ఞప్తి చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించడం అభినందనీయమని అన్నారు. మహిళా టీచర్లకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. ఖాతాలగూడ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె.విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు పెద్దలు దండెంపల్లి సత్తయ్య, పనస చంద్రయ్య, మాజీ వైస్ చైర్మన్ పామనగుండ్ల కళావతి, మహిళా ఉపాధ్యాయులు చాంద్ బి, రాణి, భవాని ,శైలజ, సునీత, అంగన్వాడి టీచర్ రమాదేవి ఉపాధ్యాయులు రాజశేఖర్, మధుబాబు ,తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సేవలను గుర్తించాలి

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** సమగ్ర శిక్షా ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా భారత దేశ తొలి ఉపాధ్యా యులు సావిత్రి భాయి ఫూలే జయంతి పురస్కరించుకొని ఆమె చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మొలిగురి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో మొట్టమొదటి మహిళా దినోత్సవం సందర్భంగా మా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి తక్షణమే డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి, కోశాధికారి పుష్పలత, ఇటికాల రమేష్, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, సింగం జానకి నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్, నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్, జానయ్యా, చంద్రమౌళి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):** ఈ దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే 164 వ జయంతి సందర్భంగా స్థానిక నల్గొండ జిల్లా కేంద్రంలో ఉన్న పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాలమహానాడు ఆఫ్ ఇండియా జాతీయ కార్యదర్శి తెల్గమల్ల యాదగిరి మాట్లా డుతూ.. స్త్రీల కోసం ప్రత్యేక పాఠశాలలు ఏర్పాటు చేసి బ్రాహ్మణులు ఎన్ని ఆటంకాలు కల్గించినా అన్నింటినీ అధిగమించి స్త్రీలకు చదువు నేర్పిన గొప్ప మహానుభావురాలన్నారు. ఆమె కేవలం ఒక ఉపాధ్యాయురాలు మాత్రమే కాదు కవయిత్రి, సంఘ సంస్కర్త అని అన్నారు. ఆమె తన భర్త పూలే మహాత్ముడు కావ డానికి అడుగు అడుగున సహకరించిన గొప్ప మహానుభావు రాలన్నారు. పూలే దంపతులు లేని ఆధునిక భారతదేశాన్ని ఊహించలేమన్నారు.దేశంలో పీడిత ప్రజల పక్షాన నిలిచిన జ్యోతిబాపూలే పూలే అడుగుజాడల్లో నడుస్తు, దళిత బహుజన బడుగుల కోసం వారు చదువుల కోసం కొట్లాడి, ఆమె వాళ్లకు చదువులు చెప్పారని వారు అన్నారు.

ఈ కార్యక్రమంలో మాలమహానాడు ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు తెల్గమల్ల రవీందర్, జిల్లా అద్యక్షులు తీగల విజయ్ కుమార్ పాల్గొన్నారు.



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## కేటీఆర్ కి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):**
హైదరాబాద్ పట్టణంలోని నందినగర్ నివాసంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని ఉమ్మడి నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ నేతలు మర్యాద పూర్వకంగా కలసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి , ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి , మాజీ ఎమ్మెల్యేలు డా.గాదరి కిశోర్ కుమార్ , ఆర్.రవీంద్ర కుమార్ , కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , ఎన్.భాస్కర్ రావు , కంచర్ల భూపాల్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ , మాజీ జెడ్పి చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి , మాజీ



గ్రంథాలయ ఛైర్మెన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి , రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణ రెడ్డి , చాడ కిషన్ రెడ్డి , నంద్యాల దయాకర్ రెడ్డి , గుజ్జ యుగంధర్ రావు, చింతల వెంకటేశ్వర్ రెడ్డి , నేవూరి ధర్మేందర్ రెడ్డి, పల్లె ప్రవీణ్ రెడ్డి, వలమల కృష్ణ, నూకల యుగంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య బలోపేతం చేయడానికి సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని త్యాగంచేసింది

**ఉదా వత్ లచ్చిరాం,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి**

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):**
మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దామెర భీమనపల్లి ప్రధానోపాధ్యాయుడు,ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదా వత్ లచ్చిరాం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులందరూ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.తర్వాత ప్రధానోపాధ్యాయుడు ఉదావత్ లచ్చిరాం కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్యాశాఖ తనకు అందించిన పుస్తకాలలో కొన్ని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల మహిళ ఉపాధ్యాయులకు, అంగన్వాడీ



టీచర్లకు బహుకరిస్తూ వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సావిత్రిబాయి పూలే తన జీవితాన్ని త్యాగం చేసి బడుగు బలహీన వర్గాల వారి అభ్యుదయం కోసం, ముఖ్యంగా స్త్రీ విద్య బలోపేతం కోసం ఎన్నో అవమానాలను ఎదుర్కొని, సంఘంలో దురాచారాలను పారద్రోలిన సమాజ ప్రేమ స్వరూపిణి అని వారి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమములో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంజీవరావు, ఉపాధ్యాయులు ఫరంగి, సికిందర్, కొండ శ్రీనివాస్, వెంకటయ్య, మంజులత, స్వరూప రాణి, మీనా,నుష్రత్, మరియమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నకిరేకల్‌లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

**నల్లగొండ టౌన్, జనవరి 3(వార్తా వేదిక సూర్య):**
నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య




అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.



## మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీశైలం గౌడ్, విద్యుత్ ఏఈ సతీష్ లకు సన్మానం

**చౌటుప్పల్, జనవరి 03( వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని 19వ మున్సిపల్ వార్డు హ్యాండ్లూమ్ మార్కెట్ కాలనీలో ఇండ్ల పైనుంచి ఉన్న విద్యుత్తు లైన్ లను తొలగించి ప్రజల సమస్యలను పరిష్కరించినందుకు గాను శుక్రవారం కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సమస్య పరిష్కారానికి కృషిచేసిన వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ ను, విద్యుత్తు లైన్ లను ఇండ్లమీద నుంచి తొలగించిన ఏఈ రాజుల సతీష్ లను కాలనీవాసులు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పల్సం సత్యం, తిరందాసు వెంకటేశ్వర్లు, సంతోష్ కుమార్, వెంకట్ రెడ్డి, దొడ్డి నాగరాజు, కొండ నరసింహ, చిట్టిపోలు రాంబాబు, చెన్నయ్య, హకీమ్ రాములు తదితరులు పాల్గొన్నారు.




## 3వ రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల సమ్మె

**చౌటుప్పల్, జనవరి 03(వార్తా వేదిక సూర్య):** సివిల్ సప్లై హమాలీ కార్మికులకు పెంచిన రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో గోదాం ముందు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 3వ రోజుకు చేరింది. మూడోరోజు హమాలీలు మోకాళ్ళపై నిల్చుని నిరసన తెలిపారు. హమాలీ కార్మికుల సమ్మెకు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి ఇమ్రాన్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 ఆగస్టు నెలలో సివిల్ సప్లై హమాలీలు రాష్ట్ర కమిషనర్‌తో కుదిరిన రేట్ల ఒప్పందం జీవోను విడుదల చేయాలని, క్వింటాలుకు 26 రూపాయల నుండి 29 రూపాయలకు పెరిగిన రేట్లు 2024 జనవరి నెల నుండి అమలు చేస్తూ ఏరియర్స్ తో కల్పి చెల్లించాలని, హమాలి కార్మికులకు, స్వీపర్లకు 10 లక్షల ఆరోగ్య భీమా సౌకర్యం అమలు చేయాలని, ప్రతి సంవత్సరం బోనస్ ప్రకటించాలని, ప్రతి హమాలి కార్మికుని కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు పిల్లి శంకర్, సివిల్ సప్లై హమాలి కార్మికులు పి శంకరయ్య, కే సైదులు, ఏ నరేష్, కే ఈశ్వర్, బి లింగస్వామి, కే మల్లయ్య, కే శ్రీకాంత్, పి లింగస్వామి, కే నరసింహ, కె వెంకటయ్య, బి యాదయ్య స్వామి, ఏ బాబు, శంకరయ్య, సంజీవ తదితరులు పాల్గొన్నారు.



## ఇంకుడు గుంతలు నిర్మిద్దాం.. వర్షపు నీటిని ఒడిసి పడదాం..

**- డాక్టర్ జాల సత్యనారాయణ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి**

**హైదరాబాద్, జనవరి 3, వార్త వేదిక సూర్య:** భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా జలమండలి సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోంది. అందులో భాగంగానే భానూర్ లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ జాల సత్యనారాయణ మాట్లాడుతూ ఇంకుడు గుంతలు రెండు రకాలు ఒకటి సాధారణ పిట్ రెండు ఇంజక్షన్ బోర్వెల్ పద్ధతి లను గురించి ఫీల్డ్ లో వివరించడం జరిగింది.

ఇంకుడు గుంతల నిర్మాణం వాటి నిర్వహణ పద్ధతుల గురించి తమను జలమండలి అధికారులను సిబ్బందిని లేదా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులను సంప్రదించవచ్చు అన్నారు. సంప్రదించాల్సిన ఫోన్ ద్వారా డాక్టర్ జాల సత్యనారాయణ ఇంకుడు గుంతల ప్రత్యేక అధికారి జలమండలి అసిస్టెంట్ డైరెక్టర్ 9989985102 కస్టమర్ కేర్ సెంటర్ 155313 లేదా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ఫోన్ 9848 330 225 నెంబర్ లలో సంప్రదించవచ్చు అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఫౌండర్ చైర్మన్ వనమాలి



డాక్టర్ టి.సురేందర్ లయన్ డాక్టర్ కోటేశ్వరరావు డిస్ట్రిక్ట్ గవర్నర్ 320ఏ, లయన్ వి భరత్ రాజ్ జోన్ చైర్ పర్సన్, వి శరత్ రాజ్ రెడ్డి ప్రెసిడెంట్ తదితరులు పాల్గొన్నారు.





## ఘపంగా పూలే 194వ జయంతి వేడుకలు

**ఎల్బీనగర్, జనవరి 03(వార్తా వేదిక సూర్య):** మన్సూరాబాద్ సహారా వద్ద పూలే యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రి భాయి పూలే విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంలో పూలే యువజన సంఘం అధ్యక్ష కార్యదర్శులు మేడిగ శ్రీధర్, స్వామి, నివాళులు అర్పించిన వారిలో నరేందర్ చారి, పిడికిలి రాజు, శ్రీనివాస చారి, బొంగు వెంకటేష్ గౌడ్, గోర శ్యాం, శేఖర్ తదితరులున్నారు.

తదుపరి నాగోల్ డివిజన్ సాయి నగర్ కాలనీలో బి సి కులాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ మాజీ కార్పొరేటర్ శ్రీమతి ముద్దగౌని లక్ష్మీప్రసన్న రామ్మోహన్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంలో బీసీ కులాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు పెద్దవూర బ్రహ్మయ్య, కన్వీనర్ మద్దెల వినయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి పగడాల ఎల్లయ్య, ఉపాధ్యక్షులు శ్రీను, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కుంచాల బ్రహ్మయ్య, ప్రధాన కార్యదర్శి ఆమనగంటి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, పగడాల లక్ష్మణ్, పెయింట్ అసోసియేషన్ డి వెంకటేష్, కే లాలు, లక్ష్మయ్య, వెంకటేష్, కృష్ణవేణి, స్కూల్ విద్యార్థులు, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిఎఫ్ సోషల్ మీడియా కన్వీనర్‌గా సత్య

**ఎల్‌బి నగర్,
వార్త వేదిక సూర్య, 03 జనవరి:**
వెనుకబడిన కులాల సమాఖ్య (బిసిఎఫ్) సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్‌గా చింతలకుంటకు చెందిన గంగాదేవి సత్య ముది రాజ్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్య క్షులు నాగనమోని చెన్న రాములు ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శుక్రవారం సత్య కు అందజేశారు. సందర్భంగా సత్య మాట్లాడుతూ బిసిఎఫ్ నియమ నిబంధనలకు, ఆశయాలకు, క్రమశిక్షణకు కట్టుబడి పని చేస్తానని ఆమె తెలిపారు.






## నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

**చౌటుప్పల్,జనవరి 03(వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ పట్టణంలోని బ్రహ్మకుమారిస్ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన విలువలతో కూడిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను శుక్రవారం మండల తహసిల్దార్ కార్యాలయంలోతహసిల్దార్ శివకోటి హరికృష్ణ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మ కుమారిస్ సంస్థ నిర్వాహకురాలు స్వర్ణలత అక్కయ్య, తడక స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలు

**చౌటుప్పల్, జనవరి 03( వార్తా వేదిక సూర్య):** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని లింగోజిగూడెం చీకోటి విజయలక్ష్మి గార్డెన్స్ లో శుక్రవారం బిజెపి మున్సిపల్, మండల కమిటీల ఆధ్వర్యంలో భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అక్షరాస్యతను పెంపొందించేందుకు విద్యాభివృద్ధి కోసం ఆమె చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు



నూకల నర్సింహారెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షుడు దర్శనం వేణు, చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు చినుకుని మల్లేశం, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, బత్తుల జంగయ్య, దాసోజు బిక్షమాచారి, ఉడుగు యాదయ్య, వెంకటేశం, ఉబ్బు బుచ్చయ్య, కడారి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహిళా ఉపాధ్యాయులకు సన్మానం

**చౌటుప్పల్, జనవరి 03( వార్తా వేదిక సూర్య):** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవను పురస్కరించుకొని చౌటుప్పల్ పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో పాలకూర శివయ్య స్మారక ట్రస్ట్




ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు. ప్రిన్సిపాల్ సరోజమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పాలకూర శివయ్య స్మారక ట్రస్ట్ చైర్ పర్సన్ పాలకూర మురళి గౌడ్, ప్రముఖ సాహితి మూర్తి బడుగు శ్రీరాములు, డాక్టర్ శ్వేతా ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## సుజాత సూపర్ మార్కెట్ షాప్ ప్రారంభోత్సవం చేసిన మున్సిపల్ చైర్మన్ వేణురెడ్డి రాజు

**చౌటుప్పల్, జనవరి 03(వార్తా వేదిక సూర్య):**
చౌటుప్పల పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పక్కన నూతనంగా సుజాత



సూపర్ మార్కెట్ షాపు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, సింగల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్, దండా అరుణ్ కుమార్, తాడూరి పరమేష్,కామిశెట్టి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.





# 'సంక్రాంతికి వస్తున్నాం'లో నా డ్రీం రోల్ చేశాను

**- హీరోయిన్ మీనాక్షి చౌదరి**

విక్టరీ వెంకటేష్, బ్లాక్ బస్టర్ హిట్ మెషిన్ అనిల్ రావిపూడి, మోస్ట్ సక్సెస్ ఫుల్ బ్యానర్ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ కొలాబరేషన్ లో వస్తున్న హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'సంక్రాంతికి వస్తున్నాం'. దిల్ రాజు సమర్పణలో శిరీష్ ఈ చిత్రాన్ని గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. మీనాక్షి చౌదరి, ఐశ్వర్య రాజేష్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. సెన్సేషనల్ కంపోజర్ భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదలైన పాటలు సెన్సేషనల్ హిట్ గా నిలిచి సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. జనవరి 14న 'సంక్రాంతికి వస్తున్నాం' ప్రేక్షకుల ముందుకు వస్తోంది. ఈ సందర్భంగా హీరోయిన్ మీనాక్షి చౌదరి విలేకరుల సమావేశంలో 'సంక్రాంతికి వస్తున్నాం' విశేషాల్ని పంచుకున్నారు.

**'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాలో పార్ట్ కావడం ఎలా అనిపిస్తోంది ?**

చాలా ఆనందంగా వుంది. చాలా గ్రేట్ ఫుల్ గా వున్నాను. ఫస్ట్ టైం కామెడీ జోనర్ ట్రై చేశాను. ఇందులో కామెడీ స్పేస్ లో కాప్ రోల్ ప్లే చేయడం చాలా ఎక్సయిటింగ్ గా వుంది. నన్ను కాప్ రోల్ చూడటం ఆడియన్స్ కి కూడా ఓ కొత్త ఎక్స్ పీరియన్స్. ఫస్ట్ టైం ఇందులో యాక్షన్ సీక్వెన్స్ లు చేశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తారు.

**సంక్రాంతి రావడం ఎలా అనిపిస్తోంది ?**

లాస్ట్ ఇయర్ సంక్రాంతికి గుంటూరు కారం రిలీజ్ అయ్యింది. ఇప్పుడు ఈ సినిమా రిలీజ్ కావడం చాలా ఆనందంగా వుంది. ఈ జర్నీ ఒక డ్రీమ్ లా వుంది. నన్ను బిలీవ్ చేసిన ఇంత మంచి అవకాశాల్ని ఇచ్చిన దర్శక నిర్మాతలు ధన్యవాదాలు. నన్ను నేను నిరూపించుకునే మంచి కథలు, పాత్రలు రావడం చాలా సంతోషంగా వుంది.

**ఇందులో కాప్ రోల్ కోసం ఏదైనా రిఫరెన్స్ తీసుకున్నారా ?**

కాప్ రోల్ చేయాలనేది నా డ్రీం. లక్కీ నా కెరీర్ బిగినింగ్ లోనే రావడం సంతోషంగా వుంది. రిఫరెన్స్ ఏమీ తీసుకోలేదు. మా డాడీ ఆర్మీ ఆఫీసర్. ఆఫీసర్ బాడీ లాంజ్వేజ్ పై ఐడియా వుంది. నేను కూడా కొంత హెూం వర్క్ చేశాను.

**వెంకటేష్‌తో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

వెంకటేష్‌తో వర్క్ చేయడం సూపర్ ఎక్స్ పీరియన్స్. ఆయన వండర్ ఫుల్ హ్యూమన్. ఆయనలో ఎప్పుడూ ఒక ఆనందం కనిపిస్తుంటుంది. ఆయన కామెడీ టైమింగ్ అద్భుతం. అనిల్, వెంకీ గారిది సూపర్ హిట్ కాంబినేషన్. సెట్ లో కూడా ఒక మంచి రేపో వుండేది. సీన్స్ అన్నీ ఫ్లోలో అద్భుతంగా జరిగాయి. వెంకటేష్ గారు చాలా ఫిట్ అండ్ ఎనర్జిటిక్ గా వుంటారు. ఆయనతో వర్క్ చేయడం గ్రేట్ ఎక్స్ పీరియన్స్.

**ఐశ్వర్య రాజేష్‌తో కలసి స్క్రీన్ షేర్ చేసుకోవడం గురించి ?**

ఐశ్వర్య రాజేష్ ఎస్టాబ్లెస్ యాక్టర్. ఐశ్వర్య నటించిన చాలా సినిమాలు చూశాను. ఒక ఫ్యాన్ మూమెంట్ లా అనిపించింది, తను చాలా పాజిటివ్ గా వుంటారు. తనతో కలసి పని చేయడం హ్యాపీగా అనిపించింది. తన నుంచి చాలా విషయాలు నేర్చుకున్నాను.

**ఈ సినిమా పాటలు బిగ్ హిట్ అయ్యాయి.. భీమ్స్ మ్యూజిక్ గురించి?**

–నేను యాక్ట్ చేసిన సినిమాలో అన్ని పాటలు సూపర్ హిట్ కావడం ఇదే తొలిసారి. గోదారి గట్టు సాంగ్ సెన్సేషనల్ హిట్ అయ్యింది. తర్వాత నా పేరు 'మీను' మీద వచ్చిన పాటకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. అలాగే బ్లాక్ బస్టర్ పొంగల్ సాంగ్ కి ట్రెమండస్ రెస్పాన్స్ వచ్చింది. భీమ్స్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. మ్యూజిక్ ఎలా అయితే బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందో సినిమా కూడా అలానే బ్లాక్ బస్టర్ హిట్ అవుతుందని ఆశిస్తున్నాను.



## "డ్రింకర్ సాయి"తో ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్నధర్మ

ప్రతిభ గల యువ హీరోలను స్టార్స్ ను చేస్తుంటారు తెలుగు ఆడియెన్స్. పర్ ఫార్మెన్స్ తో మెప్పిస్తే చాలు తమ ఆదరణ చూపిస్తారు. ఇలా తన తొలి చిత్రం "డ్రింకర్ సాయి"తో తెలుగు ప్రేక్షకుల అభిమానం సంపాదించుకున్నారు యువ హీరో ధర్మ. ఈ నెల 27న థియేటర్స్ లోకి వచ్చిన "డ్రింకర్ సాయి" సినిమా యూత్ తో పాటు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుని మంచి విజయాన్ని సాధించింది. "డ్రింకర్ సాయి" సినిమాలో హీరో ధర్మ తన డ్యాన్సులు, ఫైట్స్, యాక్టింగ్ తో అందరినీ మెప్పించాడు.

## బడా నిర్మాతల ఇన్‌వాల్వమెంట్

మహేష్ బాబు హీరోగా రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కనున్న మూవీకి సంబంధించిన అసలు పనులు ఇటీవల స్టార్ట్ చేసినట్లు తెలుస్తోంది. మంచి ముహూర్తం కావడంతో ప్రైవేట్ గా గురువారం సినిమా షూటింగ్ ని ప్రారంభించారు. అయితే ఎక్కడా కూడా అఫీషియల్ గా ఈ విషయంలో క్లారిటీ కూడా ఇవ్వలేదు. సుమారు 1000 కోట్ల బడ్జెట్ తో ఈ చిత్రాన్ని పాన్ వరల్డ్ మూవీగా కె ఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. రెండు భాగాలుగా ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమాలో హీరోయిన్ గా ప్రియాంక చోప్రాని, విలన్ గా పృథ్వీరాజ్ సుకుమారన్ ని ఫైనల్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. అయితే దేనిపైనా రాజమౌళి నుంచి అఫీషియల్ క్లారిటీ రాలేదు. ఇదిలా ఉంటే ఈ సినిమాకి వరల్డ్ వైడ్ గా హైప్ తీసుకురావడానికి రాజమౌళి పక్కా ప్లానింగ్ తో వెళ్తున్నారంట. ఇదిలా ఉంటే తాజాగా ఈ మూవీ గురించి మరో ఆసక్తికరమైన న్యూస్ బయటకొచ్చింది. ఈ సినిమాకి బాలీవుడ్ బడా నిర్మాణ సంస్థ టి-సిరీస్ ఫైనాన్స్ చేయబోతోందంట. ఇప్పటికే రాజమౌళితో భూషణ్ కుమార్ చర్చలు పూర్తయ్యాయని, త్వరలో అగ్రిమెంట్ జరగబోతోందనే ప్రచారం నడుస్తోంది. పెద్ద మొత్తంలో టి-సిరీస్ మూవీకి ఫైనాన్స్ చేస్తోందని అనుకుంటున్నారు. అయితే దీనిపై ఎలాంటి అధికారిక క్లారిటీ



లేదు. సినిమాకి ఫైనాన్స్ చేస్తున్నందుకు గాను మూవీకి సంబందించిన మ్యూజికల్ రైట్స్ తో పాటు, హిందీ థీయాట్రికల్ రైట్స్ కూడా టి-సిరీస్ కి ఇచ్చే విధంగా ఒప్పందం జరుగుతున్నట్లు ఫిలిం నగర్ సర్కిల్ లో వినిపిస్తోంది. నిజానికి జక్కన్న ఈ సినిమా నిర్మాణంలో భాగం కావడానికి హాలీవుడ్ బిగ్ ప్రొడక్షన్ హౌస్ ని రంగంలోకి దించారనే టాక్ వచ్చింది. నాలుగు సినిమాలతో సర్‌ప్రైజ్ హాలీవుడ్ నిర్మాణ సంస్థ అయితే సినిమాకి ఇంటర్నేషనల్ లెవల్‌లో మార్కెట్ వస్తుందని. భారీ కలెక్షన్స్‌ని అందుకోవడానికి స్కోప్ దొరుకుతుందని అనుకున్నారు.

## అడ్వంచర్ క్యారెక్టర్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్

యాక్షన్-హల్క్ బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ చబెల్లంకొండ సాయి శ్రీనివాస్12 35% షూటింగ్ పూర్తి చేసుకుంది. డెబ్యుటెంట్ లుధీర్ బైరెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు నిర్మిస్తున్నారు. శివన్ రామకృష్ణ సమర్పిస్తున్న చబెల్లంకొండ సాయి శ్రీనివాస్12 బెల్లంకొండ సాయి శ్రీనివాస్ కెరీర్ లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీ. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ అతని క్యారెక్టర్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు, అతన్ని అడ్వంచర్ అవతార్‌లో ప్రెజెంట్ చేశారు. రెండు కాళ్లను సీటుపై పెట్టుకుని బైక్‌ను నడుపుతూ ధైర్యంగా దూసుకెలుతున్న లుక్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్ మూమెంట్ ఇంటెన్సిటీ పెంచింది. ఒక విశాలమైన లోయ, అతని వెనుక ఒక కొండపై విష్ణువు నామాలు కనిపించడం అద్భుతంగా వుంది. ఈ పవర్ ఫుల్ విజువల్ డేంజర్, అడ్వంచర్, డివైన్ ఎనర్జీని ప్రజెంట్ చేస్తోంది. బెల్లంకొండ అడ్వంచర్ స్టంట్స్ ఇంటెన్స్ యాక్షన్‌లతో కూడిన పాత్రను పోషిస్తున్నందున ప్రేక్షకులు మరపురాని సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ని ఆశించవచ్చు.



## గ్రీన్ ఎనర్జీ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడిదారులను ఆకర్షిస్తోంది. అంతేకాక, వ్యర్థాలను శక్తిగా మార్చడం వంటి ప్రాజెక్టులను కూడా ప్రభుత్వం ముందుకు తీసుకెళ్తోంది.


**ప్రజలకు అందుబాటులో విద్యుత్**

తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం ప్రజల జీవితాలను మెరుగు పరచడంతో పాటు శక్తి వినియోగంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం. ఈ క్రమంలో రాష్ట్రం మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి పెట్టింది. తెలంగాణ పునరుత్పత్తి శక్తి రంగంలో ఇతర రాష్ట్రాల కంటే ముందంజలో ఉంది. ఈ రంగంలో రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు దేశంలోని పలు రాష్ట్రాలకు ఆదర్శంగా మారాయి. ప్రస్తుత పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టుల ద్వారా వేలాది కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. ఈ రంగంలో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడానికి రాష్ట్రం సుస్పష్టమైన విధానాలను అమలు చేస్తోంది. 2030 నాటికి 20,000 మెగావాట్ల సామర్థ్యాన్ని చేరుకోవడం మాత్రమే కాకుండా, తెలంగాణ గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారాలని ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. తెలంగాణ పునరుత్పత్తి శక్తి రంగంలో సాధిస్తున్న ఈ అద్భుత విజయాలు రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేస్తూ, శక్తి వినియోగంలో స్వచ్ఛమైన మార్గాలను అనుసరించే దేశానికే ఒక దిశానిర్దేశం అందిస్తున్నాయి.

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రమాణ స్వీకారం

**న్యూఢిల్లీ, జనవరి 3 (వార్త వేదిక సూర్య):**

ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఆయన చేత ఒడిశా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి చక్రధారి శరణ్ సింగ్ ప్రమాణం చేయించారు. రాజధాని భువనేశ్వర్‌లోని రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్, మాజీ సీఎం నవీన్ పట్నాయక్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కంభంపాటి హరిబాబు 2021 జులైలో తొలిసారి మిజోరం గవర్నర్‌గా నియమితులైన విషయం తెలిసిందే. ఒడిశా గవర్నర్ రఘుబర్‌దాస్ రాజీనామాతో.. ఆయన స్థానంలో కంభంపాటి హరిబాబును నియమిస్తూ



గతేడాది డిసెంబర్‌లో కేంద్రం ప్రకటించింది. అదేవిధంగా కేంద్ర హెూంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లా శుక్రవారం మణిపూర్ గవర్నర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాల్‌లో ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. దేశంలోని ఐదు రాష్ట్రాలకు కేంద్రం గవర్నర్లను నియమించిన విషయం తెలిసిందే. బీహార్ గవర్నర్‌గా ఆరిఫ్ మొహమ్మద్ ఖాన్, కేరళ గవర్నర్‌గా రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్, ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు, మిజోరం గవర్నర్‌గా జనరల్ విజయ్ కుమార్ సింగ్, మణిపూర్ గవర్నర్‌గా కేంద్ర హెూంశాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను నియమించింది.

## ఎక్కడున్నా తెలుగువారంతా ఒకటే

ప్రారంభించడం మనకు గర్వకారణం. డీవీఎస్ రాజు, ఇందిరాదత్ సహా ప్రముఖులు ఈ సభలకు ఎనలేని సేవలు అందించారు.

అనంతపురం నుంచి ఆదిలాబాద్ వరకూ శ్రీకాకుళం నుంచి పాలమూరు (మొదటిపేజీ తరువాయి..)

వరకూ ఎక్కడ ఉన్నా తెలుగువారంతా ఒకటే . ఏపీ, తెలంగాణలోనే కాదు...అమెరికా సహా ఏ దేశంలో చూసినా మన తెలుగువారే. బ్రెయిన్ డ్రెయిన్... బ్రెయిన గెయిన్ అవుతుందని నేను 1996లో ముఖ్యమంత్రి అయ్యినప్పుడే చెప్పాను. మన తెలుగు రాష్ట్రాల్లో ఉన్న తెలుగువారికంటే విదేశాల్లో ఉన్న తెలుగువారే భాషా, సంప్రదాయాలను కాపాడుతున్నారు.

**హైదరాబాద్ అభివృద్ధిని నేను ఆనాడే ఊహించా**

1996లో నేను సీఎం అయినప్పుడు ఈ ప్రాంత మంతా రాళ్లు, రప్పలు. ఇది ప్రపంచంలోనే ఐటీ సిటీగా తయారవు తుందని నేను ఆనాడే ఊహించాను. హైదరాబాద్ అభివృద్ధిలో టీడీపీ పాత్ర ఉంది. దేన్నయినా ముందే ఊహించగలగాలి. 96లో నేను ముఖ్యమంత్రి అయినప్పుడు నెలనెలా జీతాలు ఇవ్వలేక మూడునెలలకు ఒకసారి ఇచ్చేవాళ్లం.నేను విజన్ 2020 అన్నప్పుడు అందరూ ఎగతాళి చేశారు. తెలుగు ఏంజిల్స్ అనే స్టార్టప్ పేరుతో అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మిమ్మల్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. మనమంతా సమిష్టిగా పనిచేస్తే ఏదైనా సాధించగలము. నాడు టీడీపీ హయాంలో వేసిన పునాది కారణంగా తలసరి ఆదాయంలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది.

**ప్రపంచమంతా తెలుగువారు రాణిస్తున్నారు:**

సత్య నాదెళ్ల హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లో చదివిన వ్యక్తి. నేడు మైక్రోసాఫ్ట్ అధినేతగా తయారయ్యాడంటే అదీ మన తెలుగువారి శక్తి. దేశానికి దశ, దిశ చూపిన పీవీ మన తెలుగు బిడ్డ. 1996లో నేను ముఖ్యమంత్రి అయ్యేప్పటికే పీవి. నరసింహారావు గారు ప్రధానిగా ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు. ఆయన సంస్కరణలను అందిపుచ్చుకుని ముందుకెళ్లాను. ఐటీకి ప్రాధాన్యత ఇచ్చాను. ఐటీ తిండిపెడుతుందా, సెల్ ఫోన్ లు ఉపయోగమా అని ఎగతాళి చేశారు.

యువత టెక్నాలజీని అందిపుచ్చుకుని పారిశ్రామిక వేత్తలుగా రాణించారు. ప్రపంచంలో అమెరికాలో ఎక్కువ తలసరి ఆదాయం పొందుతున్నది మన తెలుగువారే. ఏదేశంలోనైనా ఖరీదైన ప్రాంతానికి పోతే అక్కడ మన తెలుగు మాట్లాడే వారు ఉన్నారంటే అతిశయోక్తి కాదు.

2023-24లో 3 లక్షల 30 వేల మంది భారతీయులు అమెరికాలో చదువుకునేందుకు వెళ్లగా అందులో లక్షా 80 వేలమంది తెలుగువారే. అమెరికాలో 12వ భాష తెలుగు. ముమ్మందు అన్ని దేశాల్లో తెలుగు ప్రాధాన్యత మరింత పెరుగుతుంది. యువత అవకాశాలు కోసం విదేశాలు వెళ్లారు. అయితే ఏ దేశంలోనైనా మనకు ఆమోదం రావాలంటే అక్కడి ప్రజలకు మనం సేవలు అందించాలి.

అదే సమయంలో జన్మభూమిని మర్చిపోకూడదు. కర్మభూమికి కూడా సేవలు చేయాలని నేను కోరుతున్నాను. నేడు ఏఐ, డీప్ టెక్నాలజీ యుగం నడుస్తోంది. ప్రతి ఇంటికీ ఒక ఐటీ ఉద్యోగి ఉండాలి. ప్రతి ఇంట్లో ఆంత్ర ప్రెన్యూర్ రావాలి. నేను సింగపూర్ పర్యటనలో ఒక మాట చెప్పాను. మనం పారిశ్రామిక వేత్తగా తయారై డబ్బు సంపాదిస్తే వాటిని మళ్లీ ఉపాధి కల్పనకు ఉపయోగించాలని పిలుపునిచ్చాను. ఆనాడు హైదరాబాద్ లో ఒక మంచి కన్వెన్షన్ సెంటర్ కట్టాలనుకుని దుబాయ్ ప్రభుత్వాన్ని సంప్రదించాను.

ఇక్కడ కన్వెన్షన్ సెంటర్ కడితే ఎమ్మార్ ప్రాపర్టీస్ లో విల్లాస్ కట్టేందుకు అనుమతి ఇస్తానని హామీ ఇచ్చాను. ఒక్క పైసా ఖర్చు పెట్టకుండా నేను ఇలాంటివి తెచ్చాను. ఐటీ అభివృద్ధి కోసం హైటెక్ సిటీ కట్టాను. ప్రపంచమంతా తిరిగి కంపెనీలను తీసుకొచ్చాను. ఏపీ, తెలంగాణలోనే కాదు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలుగువారందరూ పరస్పరం సహకరించుకోవాలి. పేదరికం లేని సమాజం మన లక్ష్యం కావాలి. భారత్ బయోటెక్ ఎల్లా కృష్ణ ప్రపంచానికే కరోనా వ్యాక్సిన్ తయారుచేశారు. మన ప్రధాని 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇచ్చారంటే అది హైదరాబాద్ నుంచి తయారుకావడం గర్వకారణం.

పీపీపీ విధానంలో సంపద సృష్టించవచ్చు. దక్షిణ భారతదేశంలో సంవత్సరాల తరబడి జనాభా పెరుగుదల రేటు క్షీణించడం ఆందోళన కలిగిస్తోంది. . ఏపీ జనాభా గ్రోత్ రేట్ 1.5 % .దక్షణ కొరియా .5% గా ఉంది. జపాన్, చైనా, యూరప్ వంటి దేశాల్లో జనాభా తగ్గింది. ఇండియా నుంచి మనుషులను పంపమని జర్మనీ లాంటి దేశాలు కోరుతున్నారు. నీటి భద్రత , కరువు నివారణ కోసం గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు చేపట్టాము. టెక్నాలజీ సాయంతో వ్యవసాయం లాభసాటిగా మార్చడంతో పాటు ఖర్చు తగ్గించే విధానాలపై దృష్టి పెట్టాను. ఏపీలో మౌలిక సదుపాయాల కల్పనపైన దృష్టి పెట్టాను. స్వచ్ఛాంధ్రప్రదేశ్ నినాదాన్ని ప్రజల్లోకి ఉధృతంగా తీసుకెళ్తున్నాము. భవిష్యత్ లో డీప్ టెక్నాలజీ దే హవా. వాట్సప్ గవర్నెన్స్ తీసుకొస్తున్నాం. ఆఫీస్ కు




రాకుండా 150 సర్వీసులు ఇంటి నుంచే అందించే సౌలభ్యం తీసుకొస్తున్నాం.

**తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని సేవలు చేసిన మహానుభావులు:**

ప్రపంచంలోనే తెలుగువారికి గుర్తింపు తెచ్చిన మహెూన్నత వ్యక్తి ఎన్టీఆర్ . తెలుగుకు విశేషరూపం ఎన్టీఆర్. పొట్టి శ్రీరాములు రాష్ట్రం కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ప్రాణాలు అర్పించాడు. తెలుగుభాషకు వన్నె తెచ్చిన గిడుగు రామ్మూర్తి, తెలుగు భాషా వికాసానికి రామోజీరావు వంటి వారిని ఈ సందర్భంగా మనం స్మరించుకోవాలి.

పీవీ నరసింహారావు, వెంకయ్య నాయుడు, కోకా సుబ్బారావు, జస్టిస్ రమణ, నీలం సంజీవరెడ్డి, బాల యోగి వంటి తెలుగువారు ఉన్నత పదవుల్లో రాణించారు. కరణం మల్లీశ్వరి , పుల్లెల గోపీచంద్, కోనేరు హంపి, ద్రోణవల్లి హారిక, వీవీఎస్ లక్ష్మణ్, పీవి సింధు, పెండ్యాల హరికృష్ణ, వెంకటపతి రాజు, నితీష్ కుమార్ రెడ్డి వంటి తెలుగువారు ఎందరో క్రీడాకారులు తమ ప్రతిభ చాటారు. చెన్నై నుంచి హైదరాబాద్ కు సినీ పరిశ్రమను తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశాము. నేడు తెలుగు సినిమా ప్రపంచ స్థాయికి చేరింది. కూచిపూడి భరత నాట్యం,బతుకమ్మ మన సంస్కృతికి అద్దం పడుతున్నా యని సీఎం చంద్రబాబు అన్నారు.

**పలువురు ప్రముఖులను సన్మానించిన సీఎం చంద్రబాబు:**

వివిధ రంగాల్లో నిష్ణాతులైన తెలుగువారికి బిజినెస్ అవా ర్డులను సీఎం చంద్రబాబు అందించారు. ఈ సంద ర్భంగావరల్డ్ తెలుగు ఫెడరేషన్ సావనీర్, తెలుగు ఏంజిల్స్ పేరుతోస్టార్టప్ లోగోను ఆయన లాంచ్ చేశారు.

## కుంభమేళాలో వాతావరణ సమాచారం

### ప్రతి 15 నిముషాలకు మార్పులపై అలర్ట్

**ప్రయాగ్‌రాజ్,జనవరి3(వార్త వేదిక సూర్య):**

కుంభమేళా నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్‌కు వచ్చే భక్తులు అక్కడి వాతావరణం గురించి తెలుసుకునేందుకు వాతావరణ శాఖ వెబ్‌సైట్‌లో ప్రత్యేక పేజీని పొందుపర్చామని ఐఎండీ డైరెక్టర్ మనీశ్ రణాల్కర్ తెలిపారు. ఈ వెబ్‌సైట్ ద్వారా ప్రతీ 15 నిమిషాలకు ఒకసారి వాతావరణంలో వచ్చే మార్పులను తెలుసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు.




అంతేకాకుండా రోజుకు రెండుసార్లు వాతావరణ సూచనలను అందులో జారీ చేస్తామని వెల్లడించారు. దీని కోసం కుంభమేళా నిర్వహించే ప్రాంతాన్ని తాత్కాలిక జిల్లాగా ప్రకటించామన్నారు. మహా కుంభమేళాకు ప్రయాగ్‌రాజ్ సిద్ధమవుతోంది. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవానికి ప్రపంచవ్యాప్తంగా దాదాపు 40 కోట్ల మంది వస్తారని అంచనా. ఈనేపథ్యంలో అధికారులు పెద్దఎత్తున ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. కాగా ఉత్తరాదిలోని పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయి మంచు దట్టంగా కురుస్తోంది. కుంభమేళా నిర్వహించనున్న ఉత్తరప్రదేశ్‌లోనూ ఇదే పరిస్థితి. దీంతో అధికారులు భక్తుల కోసం మరిన్ని ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. కుంభమేళాకు హాజరయ్యే భక్తుల అవసరాలు, భద్రత కోసం ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం పెద్దఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో పాల్గొనేవారి సంఖ్యను ఎప్పటికప్పుడు లెక్కించడంతోపాటు వారికి కావాల్సిన సౌకర్యాలు ఏర్పాటుచేయడం కోసం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించనున్నామని అధికారులు పేర్కొన్నారు. భక్తులకు తాత్కాలిక వసతి కల్పించేందుకు 1.6 లక్షల టెంట్లు, 1.5 లక్షల మరుగుదొడ్లు ఏర్పాటుచేస్తున్నట్లు వెల్లడించారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**